RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హుజూరాబాద్, డిసెంబర్ 14(ఎ.ఎం.ఎస్): హుజూరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ప్రణవ్ మాట్లాడుతూ 74 మందికి రూ. 32 లక్షల 54 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండవర్గాలకు న్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎవరికి ఏ కష్టం వచ్చినా సంప్రదించాలన్నారు.

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

### ప్రతీ పేదవాడి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

ఇల్లందు, డిసెంబర్ 14(ఎ.ఎం.ఎస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విశ్రమించేది లేదని, ఇల్లందు నియోజకవర్గ గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు టి. కృష్ణగౌడ్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాలత్ వెంకట్ లాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో గృహ జ్యోతి, వివిధ హామీలు అమలు చేయనున్నారన్నారు.

సంపుటి : 12 ‖ సంచిక : 187 ‖ ఆదిలాబాద్ ‖ ఆదివారం, డిసెంబర్ 15, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



కుటుంబ సభ్యులతో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తన వివాహానికి ఆహ్వానించిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు

# ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిన భారత రాజ్యాంగం

- దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది
- భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం
- భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని ఆకాంక్షించిన ప్రధాని మోదీ
- భారత రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రాముఖ్యతపై ప్రధాని మోదీ కీలక ప్రసంగం

న్యూ డిల్లీ డిసెంబర్ 14: మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఎందరో మహానుభావులు కలిసి రాజ్యాంగాన్ని రచించారని.. వారందరినీ స్మరించారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదన్నారు. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారని ప్రధాని చెప్పారు.రాజ్యాంగంపై లోక్‌సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా కీలక కామెంట్స్ చేశారు. ఇవి దేశం గర్వపడే లక్షణాలని



పేర్కొన్నారు. 75 ఏళ్ల ప్రజాస్వామ్యాన్ని వేడుకగా చేసుకునే క్షణాలివి అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో గౌరవం దక్కాలని పిలుపునిచ్చారు ప్రధాని. రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉందన్నారు. భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.భారత రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రాముఖ్యతపై ప్రధాని మోదీ కీలక ప్రసంగం చేశారు. రాజ్యాంగ పండుగను నిర్వహించుకోవడం గర్వకారణం అన్నారు. ఈ 75 సంవత్సరాలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు. ఇలాంటి కీలక సమయంలో పార్లమెంట్‌లో తాను ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ప్రధాని మోదీ. ఈ విజయం అసాధారణమైనదిగా పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సాధించిన సమయంలో భారతదేశ భవిష్యత్‌పై కలిగిన సందేహాలు, సవాళ్లను అధిగమించి.. భారత రాజ్యాంగం మనలను ఇక్కడి వరకు తీసుకువచ్చిందన్నారు. ఇది నిజంగా అద్భుత విజయం అని.. రాజ్యాంగ నిర్మాతలతో పాటు.. కోట్లాది మంది భారతీయులకు గౌరవ వందనం తెలుపుతున్నానని అన్నారు ప్రధాని మోదీ. భారతదేశం కేవలం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమే కాదని.. వేలాది సంవత్సరాల ప్రజాస్వామ్య సంప్రదాయాల కారణంగా ప్రజాస్వామ్యానికి తల్లిగా నిలిచిందన్నారు.ప్రజల మధ్య ఐకమత్యం.. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. కొందరు స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. మన ఐక్యత దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు. పేదలకు ఇబ్బంది లేకుండా వన్ నేషన్.. వన్ రేషన్ కార్డు తెచ్చాం.' అని ప్రధాని మోదీ అన్నారు.

# రహదారులకు అడ్డుగానున్న స్థంబాలు తొలగింపు...

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రోడ్డుకు అడ్డుగా ఉండి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం మరియు ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ లను తొలగించడం పై ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీంట్లో భాగంగా శుక్రవారం మింట్ కాంపౌండ్ లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో GHMC , ట్రాఫిక్ పోలీస్ శాఖ, టౌన్ ప్లానింగ్ మరియు TGSPDCL ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. నగరం లో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న రహదారులతో పాటు, షేక్ పేట్, వనస్థలిపురం, LB నగర్, గచ్చిబౌలి, ఉప్పల్, హబ్సిగూడ, మాసాబ్ ట్యాంక్ తో పాటు ఇతర రద్దీగా వుండే



రహదారులపై గల అడ్డంకులను తొలగించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రక్రియ లో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఇతర శాఖల అధికారులను నోడెల్ అధికారులుగా నియమించారు. TGSPDCL నుండి డివిజనల్ ఇంజనీర్, ట్రాఫిక్ పోలీస్ శాఖ – స్టేషన్ హౌస్ ఆఫీసర్, GHMC – ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, టౌన్ ప్లానింగ్ – ACP లను నోడెల్ ఆఫీసర్లుగా నియమించారు. ఈ నోడెల్ అధికారులు టీం గా ఏర్పడి క్షేత్ర స్థాయిలో పర్యటించి డిసెంబర్ చివరినాటికి రోడ్డుకు అడ్డుగా నున్న వాటిని గుర్తించి, వాటి తొలగింపుకు/తరలింపు కు అవసరమైన ఎస్టిమేషన్స్/అనుమతుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. 2025 ఫిబ్రవరి నాటికి తరలింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది.

దీనికి తోడు ఉపయోగంలో లేని విద్యుత్ స్తంభాలను, రోడ్డు పై పడి వున్న స్తంభాలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను సీఎండీ శ్రీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ ఆదేశించారు.

ఈ సమావేశం లో GHMC అదనపు కమిషనర్ శ్రీ శివ కుమార్, ఐఏఎస్, TGSPDCL చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ శ్రీ పి విశ్వ ప్రసాద్, ఐపిఎస్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ శ్రీ సి జోయెల్ డేవిస్, ఐ పి ఎస్, డీసీపీ ట్రాఫిక్ -3 శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు, ఐపిఎస్, డీసీపీ రాచకొండ శ్రీ వి.శ్రీనివాసులు, డైరెక్టర్ ఆపరేషన్ ( ic ) డా. N . నరసింహులు, డైరెక్టర్ ఫైనాన్స్ ( IC ) శ్రీమతి సుధా మాధురి, GHMC చీఫ్ ఇంజినీర్ శ్రీ భాస్కర్ రెడ్డి, TGSPDCL చీఫ్ ఇంజినీర్లు శ్రీ పాండ్య, శ్రీ చక్రపాణి, శ్రీ కామేష్, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, ACP లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాము

- ప్రభుత్వ గురుకులాల్లో ప్రతిభగల విద్యార్థులున్నారు
- కామన్ డైట్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. తమకు ఆత్మవిశ్వాసం కలిగించిన అలాంటి పిల్లలందరికీ సీఎం ధన్యవాదాలు తెలిపారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిల్కూరులోని టీజీ సోషల్? వెల్ఫేర్? రెసిడెన్షియల్? స్కూల్లో శనివారం కామన్ డైట్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొన్నేళ్లుగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు టాలెంట్ ఎక్కువని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తక్కువ అనే అపోహ బలంగా నాటుకుపోయింది.అలాంటి అపోహలను తొలగించాలని ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు గారు మొట్టమొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించారు. రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వారు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎంపికయ్యారు.బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్ రెడ్డి ఐపీఎస్ సర్వేలు రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులే.రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్పగా రాణించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది.విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది

.డైట్, కాస్మోటిక్, మౌలిక వసతులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదు.ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్ లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం.పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ 200 శాతం పెంచాం..దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మొత్తం పెంచడం ఎక్కడా జరగలేదు.రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23లక్షలు విద్యార్థులు చదువుకుంటున్నారు..11వేల ప్రయివేటుశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.ప్రయివేట్ స్కూల్స్ లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కు అర్హత ఉందా? మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్ ను మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నాం..?ఎందుకు మనం ఆ ఆలోచ ఆ చేయకూడదు.. ఇది మన బాధ్యత కాదా? సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల లాంటివి..విద్యార్థుల కోసం పెట్టేది ఖర్చు కాదు..అది వారి భవిష్యత్ కు పెట్టుబడి...70 ఏళ్ల నుంచి మనం నేర్చుకున్నదేంటి... వచ్చే విద్యా సంవత్సరం కోసం ముందు నుంచే ఎందుకు ప్రణాళికలు వేసుకోవడం లేదు..?ఇది ప్రభుత్వం తరపున మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి.వీటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత మనపై ఉంది..ఇది మన బాధ్యత.. ఈ బాధ్యత నుంచి మనం తప్పించుకోలేం.ఫుడ్ పాయిజన్ జరిగి ఈ మధ్య ఒక బాలిక మరణించింది.. ఆ బాలిక తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారు..శ్రీమంతుడుకి , పేదవాడికి వారి పిల్లల పట్ల ఒకే రకమైన ప్రేమ ఉంటుంది..మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలిఇది మన గౌరవ ప్రతిష్టలను పెంచేదా.. తగించేదా..? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది..ప్రతీ నెలా 10వ తేదీలోగా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు అందజేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చాం.విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించాం.

# ఉద్యమ సమయంలో నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం

### తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




హైదరాబాద్ : ఉద్యమకాలం నాటి నుంచి తెలంగాణ తల్లినే తాము ఆరాధిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహాలను గ్రామ గ్రామానా ప్రతిష్టించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ జాతికి కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం, బతుకమ్మను కించపరిచే విధంగా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేయడం నేపథ్యంలో తెలంగాణ అస్తిత్వంపై శనివారం నాడు తెలంగాణ జాగృతి సంస్థ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... సమావేశంలో వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా పలు తీర్మానాలు ఆమోదించామని చెప్పారు. ఆమోదించిన తీర్మానాలు: "ఒక చేతిలో జొన్నకర్ర, మరొక చేతిలో బతుకమ్మ ధరించిన తెలంగాణ తల్లి వైభవంపై పద్యాలు, కవితలు రచించి పుస్తకాలు వెలువరిస్తాం. పిల్లలు వాడే నోట్ బుక్స్, రైటింగ్ ప్యాడ్స్ అన్నింటిపై తెలంగాణ తల్లిని ముద్రించి పిల్లలకు ఇచ్చే ప్రయత్నం చేస్తాం. తెలంగాణ తల్లికి ఆరాధనతో కార్యక్రమం మొదలుపెట్టే సంప్రదాయాన్ని ఇకముందూ కొనసాగిస్తాం. ప్రస్తుతం రేవంత్ రెడ్డి రూపొందించిన విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం చేస్తూ తీర్మానం."మన సంస్కృతిపై దాడి జరుగుతుంటే ప్రతీ ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లిపై ప్రేమ లేదు కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి రూపం మార్చారని విమర్శించారు. తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్లుంటుందని అన్నారు. "అందరం కలిస్తేనే ఒక అందమైన బతుకమ్మ అవుతుంది... అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందన్న సందేశం ఇచ్చేది బతుకమ్మ. అలాంటి బతుకమ్మ తెలంగాణ తల్లి చేతిలో లేకపోతే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుంది ?" అని ప్రశ్నించారు. మన అస్తిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదని, కానీ అటువంటి ప్రయత్నాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అవసరం మనకు ఉందని స్పష్టం చేశారు. ఉనికి, సంస్కృతిపై దాడి జరుగుతుంటే మాట్లాడకపోతే చరిత్ర మనల్ని క్షమించదని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంపై రేవంత్ రెడ్డి ఎక్కడా లేరని గుర్తు చేశారు. తెలంగాణ పునర్నిర్మాణ సమయంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేశారని, ఉద్యమకాలంలో ఉద్యమకారులపై తుపాకి ఎక్కిపెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. బతుకమ్మ పూర్తిగా బహుజన కులాల పండుగ: దేశపతి శ్రీనివాస్బతుకమ్మ పూర్తిగా బహుజన కులాల పండుగ అని, అగ్రవర్ణాల పండుగ కానేకాదు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణ తల్లిపైనే కాకుండా బతుకమ్మపై కూడా దాడి చేస్తున్నారని విమర్శించారు. ఆదిమ సంస్కృతి నుంచి వచ్చిన బతుకమ్మ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణపై జరిగిన దాడి కన్న ఇప్పుడు ఎక్కువగా జరుగుతోందని, కొంత మందిలో ఇంకా సమైక్యవాదపు పోకడలు పోలేదని ఆరోపించారు. ఇది కేవలం తెలంగాణ తల్లిపై దాడి కాదని, మలిదశ తెలంగాణ ఉద్యమ చరిత్రను చెరిపివేయాలన్నది రేవంత్ రెడ్డి కుట్ర అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కనీసం జై తెలంగాణ అనడమే ఇష్టం లేదని, పొరపాటున ఒక్కసారి కూడా జై తెలంగాణ అని సీఎం అనడం లేదని విమర్శించారు. తెలంగాణ అమరుల స్థూపం వద్దకు కూడా సీఎం రేవంత్ రెడ్డి వెళ్లడం లేదని చెప్పారు. చార్మినార్ ను, కాకతీయ కళాతోరణాన్ని రాచరిక చిహ్నాలని సీఎం అనడం సరికాదని సూచించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమం చేయడానికి ప్రేరేపించింది తెలంగాణ తల్లి అని, తెలంగాణ తల్లి కోదండరాంను జేఏసీ చైర్మన్ ను చేసింది, కేసీఆర్ ను నాయకుడిని చేసిందని వివరించారు. అందరి గుండెల్లో ముద్రించుకొని ఉన్న తెలంగాణ తల్లిని మార్చడం దారుణమని అన్నారు. రేవంత్ రెడ్డి కిరీటం పెట్టుకోవచ్చుటా కానీ తెలంగాణ తల్లికి మాత్రం కిరీటం ఉండవద్దా ? అని ప్రశ్నించారు. ప్రాచీన శిల్ప సంపద నుంచి పుట్టింది తెలంగాణ తల్లి అని వివరించారు. శిల్ప శాస్త్రం ప్రకారం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారు: ఎమ్మెల్సీ వాణిదేవిబీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో తెలంగాణ స్వర్ణయుగాన్ని తలపించిందని, కానీ ఏడాది కాంగ్రెస్ పాలన పాత చీకటి రోజులను గుర్తు చేసిందని విమర్శించారు. శిల్ప శాస్త్రం ప్రకారం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారని, తెలంగాణ తల్లి గొప్పగా ఉండాలి.. కానీ బీదగా ఉండవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయసే కుట్ర చేస్తున్నది ఆరోపించారు. చేతి గుర్తు కోసం తెలంగాణ తల్లిలో బతుకమ్మను మాయం చేశారు: వీ ప్రకాశ్

మాజీ కార్పొరేషన్ చైర్మన్ వీ ప్రకాశ్ మాట్లాడుతూ... చేతి గుర్తు కోసం తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను మాయం చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ దుష్టలక్ష్య సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లిని కూడా వదిలిపెట్టలేదని విమర్శించారు.

# సంపాదకీయం

## పేదరికం-బాలకార్మిక వ్యవస్థ!

కాలచక్రం తిరుగుతూనే ఉంది. పేదల, ధనికుల వ్యత్యాసం కొనసాగుతూనే ఉంది. ప్రజల విభజనే కాకుండా ప్రపంచ దేశాల మధ్య అ విభజన ఏర్పడింది. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాలుగా ప్రపంచ విభజించబడింది. సామ్రాజ్యవాద దేశాలు మిగతా దేశాల, ముఖ్యంగా వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను తరలించుకుపోతుంటే, సామ్రాజ్యవాదంతో కుమ్మక్కు అయిన వివిధ దేశాల బడా పెట్టుబడిదారులు, బడా భూస్వాములు, ఆ వర్గాలకు ప్రాతినిధ్య వహిస్తున్న ప్రజావ్యతిరేక ప్రభుత్వాలు ప్రజాసంపదలను దోచుకుంటున్నాయి. ఫలితంగా ప్రపంచంలో పేదరికం ఒక పక్క, కొద్ది మంది వద్ద సంపద కేంద్రీకరణ మరోపక్క ఉంది. పేదరికం ఫలితంగా, పేద కుటుంబాలు ముఖ్యంగా వెనుకబడిన దేశాల పేదలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఫ్యాక్టరీల్లో, సేద్యపు భూముల్లో పగలు, రాత్రి పని చేసినా వారి కుటుంబ పోషణ సమస్యగా మారింది. ఆటపాటలతో, బడికి వెళ్లి చదువుకోవాల్సిన వారి పిల్లలను కుటుంబ పోషణలో భాగస్వాములుగా పనులకు పంపుతున్న ఫలితంగా వారు బాలకార్మికులుగా మారుతున్నారు. పేదల కుటుంబాల ఆదాయంలో, పిల్లల ద్వారా వచ్చే ఆదాయం 25 నుండి 40 శాతంగా ఉంది. ప్రపంచంలో పేద కుటుంబాల్లో కోట్లాది పిల్లలు ఉన్నారు. బాల కార్మికులు : 19వ, 20వ శతాబ్దంలో అనేక దేశాల్లోని 5 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలకార్మికులు ఒకే విధంగా పని చేస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం, గృహ ఆధారిత, కర్మాగారాల, మైనింగ్, రెస్టారెట్లు, పాడి పరిశ్రమ, న్యూస్ పేపర్ల బాయ్స్ వంటి పనులు చేస్తున్నారు. 2023 నాటికి ప్రపంచంలోని అత్యంత పేద దేశాల్లో ప్రతి ఐదుగురిలో ఒకరు బాల కార్మికునిగా ఉన్నారు. వీరిలో అత్యధిక సంఖ్యలో సబ్ – సహారా ఆఫ్రికాలో నివసిస్తున్నారు. ఇక్కడ ప్రతి నలుగురిలో ఒకరి కన్నా ఎక్కువ మంది పిల్లలు బాల కార్మికులుగా ఉన్నారు. 2017లో ఆఫ్రికా దేశాలైన మాలి, బెవిన్, చాడ్, గినియా బస్సోలలో 5 నుంచి 14 సంవత్సరాల పిల్లల్లో 50 శాతం పైగా బాల కార్మికులు పనిచేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది బాల కార్మికులు వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారు. యునిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థల లెక్కల ప్రకారం 2021లో ప్రపంచ వ్యాప్తంగా 5 నుంచి 17 సంవత్సరాల వయస్సు గల బాల కార్మికులు 168 మిలియన్ల మంది ఉన్నారు. వీరితో పాటు కోవిడ్ 19 కాలంలో మరో 9 కోట్ల మంది బాల కార్మికులుగా మారారు. ఆసియా ఖండంలో 22%, ఆఫ్రికాలో 32%, లాటిన్ అమెరికాలో 17% మంది బాల కార్మికులుగా పని చేస్తున్నారు. ఆసియాలోనే 114 మిలియన్ల మంది బాల కార్మికులు ఉన్నారు. మాపుల్ క్రాఫ్ట్ చైల్ లేబర్ ఇండెక్స్ 2012 ప్రకారం ప్రపంచ వ్యాపితంగా పని చేస్తున్న 76 కంపెనీలు విపరీతంగా బాల కార్మికులచేత పని చేస్తున్నాయి. ఫ్యాక్టరీ యజమానులు, పెద్ద గృహ యజమానులు, రెస్టారెంట్ల యజమానులు తక్కువ వేతనాలతో బాలకార్మికుల చేత ఎక్కువ పనిచేస్తున్నారు. వారి శ్రమ ద్వారా అధికంగా లాభం పొందుతున్నారు.

బాలలు మాత్రం శ్రమ దోపిడీకి గురవుతున్నారు. భారతదేశంలో : భారతదేశంలో పేదరికం, అధిక నిరక్షరాస్యత, నిరుద్యోగం వంటి కారణాలతో లక్షలాది మంది పిల్లలు బాల కార్మికులుగా మారుతున్నారు. సేవ్ ది చిల్డ్రన్స్ నివేదిక ప్రకారం 14 –17 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు ప్రమాదకరమైన పనుల్లో ఉన్నారు. భారత శ్రామిక శక్తిలో బాల కార్మిక శక్తి 62.8 శాతంగా ఉంది. బాలికల కంటే బాలురు ఎక్కువగా ఉన్నారు. బాల కార్మికులు గ్రామీణ భారతంలో ఎక్కువగా ఉన్నారు. ఇక్కడ 80% పిల్లలకు పని కల్పించింది. భారత దేశం వ్యవసాయ దేశం కావటం, అత్యధిక ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉండటమే అందుకు కారణం. పాలకుల విధానాల వల్ల గ్రామీణ ఉపాధి తగ్గుతూ ఉండటం వల్ల, బాల కార్మికులు గ్రామీణ ప్రాంతం నుంచి పెద్ద పట్టణాలకు వలసపోతున్నారు. ఫలితంగా పట్టణాల్లో బాల కార్మికుల సంఖ్య పెరుగుతూ ఉంది. బాల కార్మికులపై జరిగిన ఒక అధ్యయనం ప్రకారం భారత దేశంలో 1,26,66,377 మంది బాల కార్మికులు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికం. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 19,27,997 ఉండగా, దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షల పైగా ఉన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం దేశంలోని ముస్లిం జనాభాలోనే ఎక్కువ మంది బాల కార్మికులు ఉన్నారు. ఈ ఎక్కువ 40%గా ఉంది. అందుకు కారణం ఆర్థికంగా, సాంఘికంగా బాగా వెనుకబడి ఉండటం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటమే. బాల కార్మికుల సమస్యలు: పిల్లలు బాల కార్మికులుగా మారటం వల్ల, వారిని బాల్యానికి దూరం చేస్తుంది. వారి భద్రత, శారీరక, మానసిక ఆరోగ్యం ప్రభావం చూపుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వంద మంది పిల్లల్లో 16 మంది బాల కార్మికులుగా దోపిడీకి గురవుతున్నారు. గనులు, కర్మాగారాల్లో ప్రమాదకరమైన పనులు చేస్తున్నారు. అక్రమ రవాణా ద్వారా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. పిల్లలుగా విక్రయించబడుతున్నారు. కుటుంబ అప్పులు తీర్చటానికి పిల్లల చేత బలవంతంగా పని చేయిస్తున్నారు. గనుల్లో పని చేసే పిల్లలు సొరంగం కూలిపోవటం వల్ల, ప్రమాదవశాత్తు పేలుళ్లు జరగటం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదకర పదార్థాల వాసనలు పీల్చటం వల్ల ఊపిరి తిత్తుల వ్యాధులకు లోనవుతున్నారు. పెద్ద కార్మికులు ప్రవేశించలేని చిన్న సొరంగాల్లోకి బాల కార్మికులను పంపుతున్నారు. ఫలితంగా వెన్నెముక గాయాలకు గురవుతున్నారు. నేరుగా నడవలేకపోతున్నారు. బాలికలు లైంగిక దోపిడీ గురికావటమే కాకుండా వ్యభిచారంలోకి లాగబడుతున్నారు. బాల కార్మిక (నిషేదం, నియంత్రణ) చట్టం1986లో ఈ చట్టం చేయబడింది. ఈ చట్టం 14 సంవత్సరాలు పూర్తి గాని పిల్లలను గుర్తించి, బాల కార్మికుల పని గంటలు, పని పరిస్థితులను నియంత్రించటం, ప్రమాదకరమైన పరిశ్రమల్లో బాల కార్మికులను ఉపయోగించకుండా నిషేధించటం ఈ చట్టం లక్ష్యం. ఈ చట్ట నిర్దేశాలు మాత్రం అమలు జరగటం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలు అనేక పరిశ్రమల్లో బాల కార్మికులుగా పని చేస్తూనే ఉన్నారు.

బాల కార్మిక సవరణ చట్టం: 2016లో సవరించబడిన ఈ బాలకార్మిక చట్టం ఈ విధంగా పేర్కొంది. అన్ని వృత్తులలో పిల్లలచే పని చేయించటాన్ని నిషేధించటం, ప్రమాదర పనుల్లో, ప్రక్రియల్లో యుక్తవయస్కులు నిమగ్నమవ్వటాన్ని నిషేధించటంగా చెప్పింది. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన యజమానులకు కఠినమైన శిక్షలు విధిస్తుంది.అనేక సార్లు సంప్రదింపులు జరిపిన తర్వాత చట్టంలో మరిన్ని సవరణలు చేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. చైల్డ్ లేబర్ ( నిషేధం–, నియంత్రణ) సవరణ నియమాల కింద నిబంధనలు ఇలా ఉన్నాయి. పిల్లలు, కౌమార దశలో ఉన్న కార్మికుల నివారణ, నిషేధం, పునరావాసాన్ని విస్తృతం చేయటం, పని గంటలు, పని పరిస్థితులకు సంబంధించి చట్టప్రకారం పని చేయటానికి అనుమతించబడిన కార్మికుల రక్షణ కల్పించటం. బాల కార్మికుల కోసం చేసిన కార్మిక చట్టాలు, వారి హక్కుల కోసం చేసిన చట్టాలు ఏవీ ఆచరణలో అమలు జరగటం లేదు. ప్రభుత్వాలు చట్టాలు చేయటానికే పరిమితం అవుతూ ఆచరణను పక్కన పెడుతున్నాయి. అసలు చట్టాల పట్ల పాలకులకు చిత్తశుద్ధే లేదు. అందువల్ల పాలక ప్రభుత్వాలు చేసిన చట్టాలు, బాల కార్మికులకు నిరుపయోగంగా మారాయి. చట్ట విరుద్ధంగా బాల కార్మికుల చేత పని చేయిస్తున్న ఫ్యాక్టరీల యజమానులు సంపన్న కుటుంబాల యజమానులు ఎటువంటి శిక్షలకు గురికావటం లేదు. పేదరికానికి, బాల కార్మిక వ్యవస్థకు అవినాభావ సంబంధం ఉంది.

పేదరికం పోకుండా బాల కార్మిక వ్యవస్థ తొలగిపోదు. పేద కుటుంబాలు, తమ ఆర్థిక పరిస్థితుల వల్లే పిల్లలను పనులకు పంపుతున్నారు. పేదల ఆర్థిక పరిస్థితి మారితే, వారి పిల్లలు బాలకార్మికులుగా మారరు. అందుకు పేదలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావాలి. గ్రామీణ పేదలకు భూమి పంపిణీ జరగాలి. ఫ్యాక్టరీల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి. గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించాలి. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలి. పాలకుల వర్గ స్వభావం ఇందుకు విరుద్ధమైంది. గ్రామీణ, పట్టణ పేదలు ఐక్యంగా ఉద్యమించటం ద్వారా వాటిని సాధించుకోవాలి.

# విజయ్ దివస్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

1971లో జరిగిన ఇండో–పాక్ యుద్ధంలో భారత త్రివిధ దళాలు గెలుపొందిన శుభ దినంగా 16 డిసెంబర్ రోజున దేశవ్యాప్తంగా ‘‘విజయ్ దివస్’’ వేడుకలను సగర్వంగా, ఘనంగా నిర్వహించుకోవడం ఒక ఆనవాయితీగా వస్తున్నది. బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ విముక్తి పోరాటంగా 03 డిసెంబర్ 1971న ప్రారంభమైన ఇండియా–పాకిస్థాన్ యుద్ధం13 రోజుల పాటు కొనసాగిన పిదప 16 డిసెంబర్ 1971 రోజున పాకిస్థాన్ ఓటమిని అంగీకరించడంతో బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడం, ఇండియా త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ లొంగి పోవడం, భారత్‌తో పాటు బంగ్లాదేశ్‌లో విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. నాటి నుండి ప్రతి ఏట మన త్రివిధ దళాల పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ నాటి యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేయడా సాంప్రదాయంగా వస్తున్నది.

ఈస్ట్ పాకిస్థాన్, వెస్ట్ పాకిస్థాన్‌లో మధ్య తారస్థాయికి చేరిన విభేదాలు:

1947లో స్వాతంత్ర్యం పొందిన తర్వాత జరిగిన తీవ్ర పరిణామాల్లో దేశం భారత్, పాకిస్థాన్ అనబడే రెండు ముక్కలుగా విభజించబడడం, విభజన తీవ్ర రక్తపు మరకలతో జరగడం చూసాం. విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన పాకిస్థాన్‌లో ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్), వెస్ట్ పాకిస్థాన్ (నేటి పాకిస్థాన్) అన రెండు ప్రాంతాలు చేరడం జరిగింది. వెస్ట్ పాకిస్థాన్ అణచివేత చర్యలతో ఈస్ట్ పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్ నలిగి పోవడం, రెండు ప్రాంతాల ప్రజల మధ్య తీవ్రమైన విభేదాలు పొడచూపడంతో రెండు ప్రాంతాల మధ్య తీవ్ర ఘర్షణలు కొనసాగడం జరిగింది. నాటి పాకిస్థానీ జనరల్ యేహ్యా ఖాన్ దుందుడుకు చర్యలు, బంగ్లాదేశీయులను అణిచివేత, మహిళల మానభంగాలు, అమానవీయ మారణహోమంతో రెండు పాకిస్థానీ ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం పొడచూపడంతో బంగ్లాదేశ్ స్వతంత్రం కోసం యుద్ధం అనివార్యం అయ్యింది. ఈ పోరాటంలో బంగ్లాదేశ్ “ముక్తి బహిణి” దళాల భాగస్వామ్యం కూడా ప్రధానమైనదిగా పేర్కొనబడింది.

“ఆపరేషన్ ట్రిడెంట్” దెబ్బకు తోక ముడిచిన పాకిస్థాన్:

బంగ్లాదేశ్ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా వెస్ట్ పాకిస్థాన్ ప్రభుత్వం పని చేయడంతో “బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్”లో తమ స్వతంత్రం కోసం “బంగ్లా విముక్తి” పోరాటాలు ఎగిసిపడడం, దానికి నాటి ఇందిరాగాంధీ నేతృత్వపు భారత ప్రభుత్వం కూడా సహకరించడం గమనించాం. 03 డిసెంబర్ 1971 రోజున భారత్‌పై పాకిస్థానీ ఏయిర్ ఫోర్స్ దాడులు జరపడంతో ఇండియా, పాకిస్థాన్‌లో మధ్య యుద్ధం ప్రారంభం అయ్యింది. దీనికి బదులుగా భారత త్రివిధ దళాలు, ముఖ్యంగా భారత నావికా దళం 04 డిసెంబర్ 1971న నిర్వహించిన “ఆపరేషన్ ట్రిడెంట్” జవాబుతో కరాచీ పోర్ట్ నామరూపాలు లేకుండా పోవడంతో పాకిస్థాన్ బిత్తరపోవడం, భారత్ తన ప్రతాపాన్ని పాక్‌కు రుచి చూపడం గత ఘన చరిత్రగా నిలిచిపోయింది. 14 డిసెంబర్ 1971 రోజున ఈస్ట్ పాకిస్థాన్ గవర్నర్ ఇంటిపై భారత ఏయిర్ ఫోర్స్ దాడులు చేయడంతో ఖంగుతిన్న పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి బంగ్లాదేశ్ ఏర్పడడానికి అంగీకరించడం, 16 డిసెంబర్‌న పాకిస్థానీ జనరల్ ఏ ఏ కె నాజియా నేతృత్వంలో 93,000 పాకిస్థానీ సైన్యం లొంగి పోవడంతో, పాకిస్థానీ కంబందహస్తాల నుంచి బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ స్వేచ్ఛను పొందిన ఫలితంగా మరో కొత్త దేశంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించడం జరిగిపోయింది.

ఇండో–పాక్ యుద్ధంలో ప్రాణ నష్టం:

భారత జనరల్ సామ్ మనేక్‌షా నేతృత్వంలో సాధించిన విజయంలో పాటు 3,000 మంది వరకు భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం, 9,851 మంది వరకు గాయపడడం విచారకరం. పాకిస్థాన్ సైన్యంలో 8,000లకు పైగా మరణాలు, 25,000ల వరకు సైనికులు గాయపడడం జరిగింది. తొమ్మిది నెలలుగా జరిగిన ఈస్ట్, వెస్ట్ పాకిస్థాన్ పోరాటంలో పాకిస్థానీ అనుకూల, వ్యతిరేక దళాల మధ్య జరిగిన పోరులో 3 లక్షల నుంచి 3 మిలియన్ల వరకు సాధారణ ప్రజలు/సైనికులు మరణించడం, అనేక మంది మహిళలు మానభంగం చేయబడడం లాంటి అమానవీయ ఘటనలు చోటు చేసుకోవడం వెస్ట్ పాకిస్థానీ ప్రభుత్వ పెద్దల ఫలితమే అని అర్థం చేసుకోవాలి.

భారత త్రివిధ దళాలు అర్జించి పెట్టిన ఈ ఘన విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 16 డిసెంబర్ రోజున “విజయ్ దివస్” నిర్వహించుకోవడం, ప్రాణత్యాగం చేసిన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు చేయూతను అందించడం జరుగుతున్నది.

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష



ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... ‘అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు’ అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు.

“మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి” అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. “ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది”.తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన ‘ఆంధ్ర రాష్ట్రం’ అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. “ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు” అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. “మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు” అని పేర్కొన్నారు.1952 అక్టోబరు19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. “మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి” అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు..“ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. ‘ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది’ అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది.”

ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం.2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం.

“ పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. “మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు.”“మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. ‘మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15–20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృథా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే థార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి.” అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. “నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు” అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952)ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. “ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు’’. ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. 57వ రోజు ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు. తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడు. డిసెంబర్ 16వ తేదీన రెండెడ్ల బండి మీద కట్టిన రథంపై శ్రీరాములు అంతిమ యాత్ర జరిగింది.

మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన ఘనుడు ఉక్కుమనిషి 'సర్దార్'

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే– దేశ స్వాతంత్ర్యం అనంతరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన ‘సర్దార్’. ‘ఉక్కుమనిషి’గా దేశ ప్రజ లంతా కీర్తించిన ఆయనను సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. భారతదేశంలో కలిసేందుకు విముఖంగా ఉన్న, విభేదిస్తున్న పలు రాష్ట్రాలను జాతీయవాది అయిన పటేల్ ఒప్పించి, ఏకం చేసి భారతదేశంలో ఐక్యం చేసిన నేపథ్యంలో ఆయన్ను భారత దేశ ఉక్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కూడా పిలుస్తుంటారు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవారు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యాక ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నారు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి ‘బారిస్టర్’ చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపాదించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యా సంస్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడలేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపు ఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించు కోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచరుడు, కార్యదీక్షా పరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1932లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉపయోగ.పడింది.గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకునిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలం దించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది ...ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ– ‘కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పోవడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను’ అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా... ‘తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి’ అని పటేల్ పిలుపు నిచ్చారు. కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపాయలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలా చారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబేద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో ‘భారతరత్న’ పురస్కారం ప్రకటించింది. అఖండ భారతావని సమగ్రతకు



సమైక్యతకు చిత్త శుద్ధితో కృషి సల్పిన సర్దార్ పటేల్ ఖ్యాతిని అంతర్జాతీయంగా చిరస్థాయిగా నిలపాలని నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ పటేల్ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించి శ్రీకారంచుట్టారు. విగ్రహాన్ని గుజరాత్‌లో నర్మదానది మధ్యలో సర్దార్ సరోవర్ డ్యాంకు మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించేందుకు నిర్ణయించి నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. ఈ విగ్రహం నిర్మాణం అక్టోబర్ 2014లో ప్రారంభించి అక్టోబర్ 2018 లో అంటే 4 సంవత్సరాల కాలంలోనే పూర్తి చేశారు. ఐక్యతా ప్రతిమను సర్దార్ వల్లభభాయి పటేల్ 143వ జయంతి సందర్భంగా 2018 అక్టోబర్ 31వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు.గుజరాత్‌లో 182 నియోజక వర్గాలున్న నేపథ్యంలో పటేల్ విగ్రహం ఎత్తు 182 మీటర్లు ఉండేట్లుగా నిర్మించారు. ఈ విగ్రహం ఎత్తు 597 అడుగుల ఎత్తుతో 19వేల చదరపు కిలోమీటర్ల వ్యాసార్ధంలో 3000 కోట్ల భారీ ఖర్చుతో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీని కోసం 75వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, 5వేల 700 టన్నుల ఉక్కు, 18వేల 500 టన్నుల స్టీలు రాడ్లు, 22వేల 500 టన్నుల రాగి షీట్లు వినియోగించారు. 2500 మందికి పైగా కార్మికులు పనిచేశారు. అమెరికాలోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహానికి రెండింతలు పెద్దదియైన సర్దార్ పటేల్ ఐక్యత స్మారక చిహ్నం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం కావడం భారతీయులకు గర్వకారణం.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల అవినీతిపై విచారణ జరపాలి రైతు కూలీ సంఘం -



దమ్మపేట డిసెంబర్14(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం శనివారం రోజుతెలంగాణా రైతుసంఘం దమ్మ పేట మండలం కమిటీ. సంఘం మండల ఉపాధ్యక్షులు. మోరంపూడిశ్రీనివాసరావు అధ్యక్షతన ముఖ్యుల సమావేశం దమ్మపేట సుందరయ్య భవనంలో జరిగింది ఈసమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మినారాయణ మాట్లాడుతూ పత్రికలకు పత్రికా ప్రకటన విడుదల చేశారు దమ్మపేట మండలంలో. వరి ధాన్యం. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు లో. అనేక అక్రమాలు. అవినీతి భారీగానే జరుగుతుంది దీనీపై. భద్రాద్రి కొత్తగూడెం. జిల్లా కలెక్టర్ . జోక్యం చేసుకుని దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు మండలంలో ధాన్యం కొనుగోలు లో. 80. కేజీలు ధాన్యం. నకు. శాల్తీ కి. 5. కేజీలు. తరుగు. తీస్తున్నా రు. తిరుగు పేరుతో అవినీతి జరుగుతోంది ఆంధ్రా రాష్ట్రంలో నుంచి. సన్న ధాన్యం. మండలానికికొంతమంది తెప్పించి. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే. క్వింటా 500. బోనస్. దళారులు తింటున్నా రు రైస్ మిల్లు యజమానులు కొంత మంది. ప్రభుత్వ అధికారులు తో లాలూచీపడి కుమ్మక్కై. పెద్ద ఎత్తున. అవినీతి కి. పాలు పుడుతున్నారుప్రజాప్రతినిధులు కు కూడా కుంభకోణంలో పాత్ర ఉన్నట్లుగా వార్తలు. మండలం మొత్తం. చర్చ లు జరుగుతున్నది కావునా తెలంగాణ రైతుసంఘం పక్షాన. రాష్ట్ర ప్రభుత్వం ను. తక్షణమే స్పందించి. విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ప్రజలు రైతులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిబా పూలే ఆశ్రమ పాఠశాల్లో నూతన భోజన పట్టికను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం





భద్రాచలం నియోజకవర్గం డిసెంబర్14(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మగూడ మండలం లో తెలంగాణ వ్యాప్తంగా వసతిగృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయాన్ని అందించేలానే సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వసతి గృహ విద్యార్థుల నూతన భోజన మెనూ పట్టికను దుమ్మగూడెం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనకబడిన ఆశ్రమ తరగతుల బాలికల పాఠశాలలో సంబధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల నేతృత్వంలో భోజన మెనూను కాస్మొటిక్స్ విభాగాలను ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులుతెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలోసంబధిత విద్యాశాఖ అధికారులు, మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి.

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝూన్సీ సౌజన్య.



బయ్యారం డిసెంబర్14(వుదయం ప్రతినిధి): తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నెహ్రూ సెంటర్ వద్ద జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో ఉద్యోగులు తమ సమ్మెలో భాగంగా 9వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జీతం కంటే జీవితం కోసం మన హక్కులు సాధించే వరకు విశ్రమించకూడదని పిలుపునిచ్చారు. మన ఉద్యోగాలు రెగ్యులర్ చెయ్యాలంటే ప్రభుత్వానికి సమయం కావాలనుకుంటే, తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19325 మంది 9 విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలకు కావలసిన అర్హతలతో రూల్ అఫ్ రిజర్వేషన్, రోస్టర్ కం మెరిట్, ఇంటర్వ్యూ, రిటన్ టెస్టుల ద్వారా నియమించబడ్డామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగానైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందో ఆవిధమైన అన్ని అన్ని సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా రాష్ట్రంలో కాంప్లెక్స్ పాఠశాలలు, ఎంఆర్సీ కార్యాలయాలలో నాణ్యమయిన పనులు నిలిచిపోయాయి. అలాగే అన్నీ కేజీబీవీలలో బోధన నిలివేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా మానవతా దృక్పథంతో 12 నుండి 18 సంవత్సరాలుగా పేద పిల్లలు చదువుతున్న కెజిబివి పాఠశాలల బలోపేతానికి పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులు కృషి చేస్తున్నారన్నారు. ఈ శ్రమను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే స్పందించి బేసిక్ పే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సేవ్ లాల్ సేన రాష్ట్ర నాయకులు వెంకన్న ,మాల మహానాడు రాష్ట్ర నాయకులు పిల్లి సుధాకర్ ,వివిద ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష న్యాయమైన డిమాండ్లను అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలన్ను చేస్తూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష టీచింగ్ ,నాన్ టీచింగ్ ,కెజిబివి స్పెషల్ ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను వీక్షించిన ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ రామకృష్ణారావు



హైదరాబాద్, డిసెంబర్14వుదయం (ప్రతినిధి): తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన నూతన డైట్ నేను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ రామకృష్ణారావు తో పీఏసీ చైర్మన్ అరేపూడి గాంధీ మరియు స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల నేడు అత్యున్నత ఫలితాలు సాధిస్తూ ప్రభుత్వ విద్యారంగంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలన్న సమన్నత లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పిల్లల స్థితిగతులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాంజీ గోండ్ నిలయానికి సంవత్సరానికి సరిపడా సరుకులు అందజేత



కాసిపేట డిసెంబర్ 14 (వుదయం విలేకరి)బెల్లంపల్లి కేంద్రంలో గల రాంజీ గోండ్ నిలయానికి దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ సి ఎస్ ఆర్ నిధులతో యూనిట్ హెడ్ బాల గిరిధర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ చేతుల మీదుగా రెండు లక్షల 60 వేల విలువగల సంవత్సరానికి సరిపడా భోజన సరుకుల ను అందజేశారు ఈ కార్యక్రమంలో ఏ. జి.ఎం. హెచ్.ఆర్ ఉమా శంకర్ , లైజనింగ్ ఆఫీసర్ తిరుపతి వెల్ఫేర్ ఆఫీసర్ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు

# బీసీ హాస్టల్ తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



జన్నారం,డిసెంబర్ 14(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని బీసీ హాస్టల్ ను మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ తనిఖీ చేశారు. బీసీ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఆయన శనివారం ఉదయం స్థానిక బీసీ హాస్టల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని వ్యక్తి మృతి



లక్షెట్టిపేట డిసెంబర్14:( వుదయం ప్రతినిధి):- మున్సిపాలిటీలోని జాతీయరహదారి పై ఆర్టీసీ బస్సు ఢీకొని ఇటిక్యాలకు చెందిన చుంచాను లింగయ్య (62) అనే వ్యక్తి మృతిచెందాడని ఎస్సై సతీష్ తెలిపారు. శనివారం ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనం పై లక్షెట్టిపేట మార్కెట్ కు వెళ్తుండగా మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు వెనకనుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుని భార్య చుంచు లక్ష్మీ పిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బస్సును అదుపులోకి తీసుకొని బస్సు డ్రైవరు సంబోదు కొండయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "గొడుగు" అందజేత



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్14(వుదయం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోనిశాలిగౌరారం మండల కేంద్రంలోని మార్కెట్ రోడ్డు పక్కన బాలరాజు, తోట అంజయ్య కలిసి ఇడ్లీ బండి నడుపుతున్నారు. బండి వద్ద ఇడ్లీ తినేవారికి నీడ లేకపోవడంతో వారి సౌకర్యం కొరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "గొడుగు"ను క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వడ్లకొండ బిక్షం, సభ్యులు దామెర్ల శ్రీనివాస్, దునక వెంకన్న తదితరులు ఉన్నారు. గొడుగును అందజేసిన లయన్స్ క్లబ్ వారికి బాలరాజు, అంజయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప స్వాముల సన్నిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

జనగామ, డిసెంబర్14(వుదయం ప్రతినిధి): జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని అయ్యప్పమాల ధరించిన స్వాములు శబరిమలకు వెళుతున్న సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్ కూకట్ పల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు ఇరుముడి కట్టుకొని వెళుతున్న సందర్భంగా దయాకర్ రావు ఆలయంలో వారిని కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిల,తైలా అభిషేక పూజలు....

**భక్తులచే పరమశివునికి రుద్రాభిషేకలు,అర్చనపూజలు**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి) జిల్లా లోని బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో మార్గశిర మాసం శుక్ల చతుర్దశి, ప్రదోషకాల పౌర్ణమి శనివారం నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ అదివారం నాడు వివిధ జిల్లాలు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు,భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు. ఈ మాసములో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయుడం ఏంతో పుణ్యఫలితమనిఅన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారినిపూజించారని అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,ఆలయ కమిటీసభ్యులు,వీరశేకర్, ప్రభాకర్,పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్,ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన మెనూను ప్రారంభించిన..మాన్య నాయక్




తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలలో 40 శాతం డైట్ , 200 శాతం కాస్మెటిక్ ఛార్జిలను పెంచినారు. పెరిగిన చార్జీలకు అనుగుణంగా శనివారం రోజు అన్ని సంక్షేమ హాస్టల్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో శాలిగౌరారం మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో మండల ప్రత్యేక అధికారి మాన్యా నాయక్ నూతన మెనూను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మండల అధికారులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి ,మండల విద్యాధికారి మందుల సైదులు, ఎంపీ ఓ పద్మ, మండల స్టాటిస్టికల్ అధికారి రాందాస్ పాల్గొన్నారు.

# ఇన్నోవేషన్, గ్లోబల్ ఏఐ ఇంజనీరింగ్ హబ్బును ప్రారంభించిన పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు





హైదరాబాద్, డిసెంబర్14వుదయం (ప్రతినిధి): గ్లోబల్ ఐటి, ఇంజనీరింగ్ సొల్యూషన్స్ సంస్థ టెక్వేవ్, హైదరాబాద్ గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని టెక్ పార్కులో ఈ నూతన బ్రాంచ్ ని తెలంగాణ సమాచార సాంకేతిక, కమ్యూనికేషన్, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్ వేవ్ కొత్త ఇంజనీరింగ్ ప్రారంభోత్సవంలో పాలుపంచుకోవటం ఎంతో సంతోషించదగిన విషయమని ఆయన అన్నారు. 3000 మందితో ప్రారంభమవుతున్న ఈ సమస్త దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కృత్రిమ మేధస్సు పరివర్తన శక్తిని ఉపయోగించడం ద్వారా సంస్థలకు విప్లవాత్మకంగా మార్చి ఈ మిషన్ లో కీలకమైన దశను సూచిస్తుందని ఆయన అన్నారు. టెక్ వేవ్ సహ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ దామోదర్ రావు మాట్లాడుతూ మేం ప్రపంచవ్యాప్తంగా చాలామందితో అసోసియే ట్లతో రెండు దశాబ్దాల వృద్ధిని సాధించామని ఆయన అన్నారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఈ కొత్త కార్యాలయం అసోసియేట్స్ శ్రేయస్సు, ఉత్పాదకత, సృజనాత్మకతను పెంపొందించడంలో ముందుంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరంలో మా రెండో కార్యాలయాన్ని ప్రారంభించడం మా మొదటి ఏఐ ఇంజనీరింగ్ వాట్ ను ప్రారంభించడం టేక్ వేవ్ గ్లోబల్ సేవలు పరిణామములో ఒక ముఖ్యమైన మైలురాయని సూచించారు. ఈ విస్తరణ మా అభివృద్ధికి నిదర్శనం మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లైంట్లకు అసాధారణమైన విలువను అందించడంలో మా నిబద్ధతను చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

**వసతి గృహ సాధారణ మెనూ డైట్ ప్రారంభించిన తాహసిల్దార్**



ఎండపల్లి, డిసెంబర్14(వుదయం విలేఖరి): గురుకుల వసతి గృహ విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని తాసిల్దార్ కడార్ల రవికాంత్ పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రభుత్వం గురుకుల సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కామన్ డైట్ మెనూ ప్రారంభించింది. మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో తాహసిల్దార్ ముఖ్యఅతిథిగా వసతి గృహ సంక్షేమాధికారి ఎండీ అప్సర్ తో కలసి మెనూ డైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల సంక్షేమ వసతి గృహాల్లో డైట్ కాస్మొటిక్ చార్జీలు పేరగకపోవడంతో ప్రభుత్వం నూతన డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు, ఆరోగ్య సంరక్షణ లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వసతి గృహా సంక్షేమ అధికారి ఎండీ అఫ్సర్ వసతి గృహ సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ బాలుర పాఠశాల కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన మెనూ ప్రారంభం...

## జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



మెట్ పల్లి డిసెంబర్ 14 (వుదయం విలేకరి)మెట్ పల్లి మైనార్టీ బాలుర పాఠశాల కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన మెనూ ను జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు ఉన్నతంగా చదువుకొని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు ప్రభుత్వం మెనూ చార్జీలు 40 శాతం మేర కాస్మోటిక్ 200 శాతం మేర పెంచి విద్యపై తమకున్న విధానాన్ని తెలుపకన తెలిపిందన్నారు

ఈ విధమైన హాస్టల్లో తెలంగాణలో తప్ప దేశంలి మరి ఏక్కడ లేవని తెలియజేశారు ప్రభుత్వ విధానాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలన్నారు అంతేకాక ఆయన విద్యార్థులతో మమేకమై వారి బాగోగులు తెలుసుకున్నారు అనంతరం పాఠశాలలోని క్లాస్ రూమలు స్టోర్ రూమ్ మూత్రశాలలు కిచెన్ డైనింగ్ హాల్ డార్మెటరీ ని తనిఖీ చేసి వారి సంతోషాన్ని వ్యక్త పరిచారు పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలను చూసి ఆయన మైమరిచిపోయారు వారిని అభినందించారు ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లను కొనియాడారు అనంతరం ఓటు కమిటీ హెల్త్ కమిటీలతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతన విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనం చేశారు మూడు గంటల పాటు పాఠశాలలో గడిపిన ఎస్పీ ఇక్కడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు ప్రిన్సిపాల్ ను అభినందించారు వీరితో పాటు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డిఎస్పి ఏ రాములు సిఐ ఏ నిరంజన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ కే తిరుపతి కో ఆర్డినేటర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆరోగ్యం ఎదుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

**మేడిపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ లో కామన్ డైట్ కార్యక్రమం ప్రారంభం**
**జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ**



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టల్లో గురుకులాలు మైనారిటీ స్కూల్స్ కాలేజీలలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు రూపొందించిన కామన్ డైట్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ ఇన్స్టిట్యూషనల్ ఎడ్యుకేషన్ స్కూల్ అండ్ కాలేజ్ లో కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు గతంలో ఉన్న డైట్ చార్జీలు 40 శాతం

ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందన్నారు పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందన్నారు విద్యార్థిని విద్యార్థులు చిన్న తనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని సూచించారు కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఎస్పీ మైనారిటీ రెసిడెన్షియల్ పరిసరాలను కిచెన్ క్లాస్ రూమ్స్ వాటర్ ప్లాంట్ వాష్ రూమ్స్ ను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాలలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ భోజనం చేశారు చీఫ్ మినిస్టర్ కప్ -2024 వివిధ ఆటల్లో గెలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్ మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల ప్రారంభం...

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



మేట్ పల్లి డిసెంబర్ 14 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలోని పలు కమ్యూనిటీ భవనాలకు కుల సంఘ భవనాలు అభివృద్ధి పనులకు డ్రైనేజీ సిసి రోడ్ల అభివృద్ధి పనులకు ఎస్డిఎఫ్ నిధుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది ఇందుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆయా సంఘాల అధ్యక్షులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో 4 కోట్ల 64 లక్షల ఎస్డిఎఫ్ నిధుల నుండి నిధులు మంజూరు అయ్యాయని

మెట్పల్లి పట్టణంలో 46 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని వాటికి సంబంధించిన సంఘ కమిటీ భవనాలకు శనివారం ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని అనంతరం నిర్మాణ అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు డ్రైనేజీలు సిసి రోడ్లకు నిధులు మంజూరు కాగా వాటిని శనివారం ప్రారంభించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధిపై దృష్టి సారించిందని ఇది ప్రజల పాలన ప్రజా ప్రభుత్వం ప్రజలకు లబ్ధి చేకూర్చే పథకాలతో ముందుకు సాగుతుందన్నారు ప్రతిపక్షాలు ఓరువలేక అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని ప్రజలు గ్రహిస్తున్నారని అలాగే ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వడం జరుగుతుందని అర్హులైన పేద ప్రజలు లబ్ధి పొందాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం కౌన్సిలర్ రాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ఆకుల లింగారెడ్డి షాకీర్ జట్టి లక్ష్మణ్ దానవేణి గంగరాజు నారాయణ యాదవ్ మల్లయ్య యాదవ్ తుమ్మనపల్లి రాంప్రసాద్ గాజ రాజారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూతర నాయకులు కార్యకర్తలు కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కేసుల్లో ఇరుక్కుంటే నష్టమే తప్ప లాభం ఉండదు



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లింగంపల్లి విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, బెంచ్ మెంబర్లు మంగళంపల్లి రాజ్ కుమార్, పారనంది సురేందర్, సిహెచ్. అశోక్ రెడ్డి, కనపర్తి కవిత, న్యాయవాదులు సంగేమ్ రవీందర్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సంగెం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యానారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకాగౌడ్ శంకర్ గౌడ్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ప్రొసిడింగ్ పత్రాల అందజేత...

**అభివృద్ధి పనులకు భూమి పూజ...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు**



మేట్ పల్లి డిసెంబర్ 14 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ 21వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నిధులు విడుదల చేపించి శనివారం ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసి పనులను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగ రావు కోమిరెడ్డి విజయ్ అజాద్ ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమిరెడ్డి విజయ్ అజాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ప్రజాలు తదితరులు పాల్గొన్నారు

# నూతన బూత్ కమిటీల ఏర్పాటు...



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం తాండ్రియాల 80 81 82 83 వ బూతుల నూతన బూత్ అధ్యక్షులను శనివారం నియమించడం జరిగింది నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# వెంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాస ఉత్సవ వేడుకలు

కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తేదీ 16 12 2024 నుండి తేదీ 16 1 2025 గురువారం వరకు ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడును ఇందులో భాగంగా తేదీ 4 1 2025 శనివారం సాయంత్రం 7 గంటలకు లక్ష పుష్పార్చన తేదీ 7 1 2025 మంగళవారం సాయంత్రం 7 గంటలకు నమ్మాల్వార్ పరమపదోత్సవం తేదీ 7 1 2025 బుధవారం సాయంత్రం 7 గంటలకు దీపోత్సవం తేదీ 10 1 2025 శుక్రవారం ముక్కోటి ఏకాదశి తేదీ 11 1 2025 శనివారం ఉదయం 7 గంటలకు కుడారై ఉత్సవం తేదీ 13 1 2025 సోమవారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు గోదా రంగనాథ కళ్యాణం తేదీ 15 1 2025 బుధవారం సాయంత్రం 7 గంటలకు ఉంజల్ సేవ ఏకాంత సేవ తేదీ 16 1 2025 గురువారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు చక్రస్నానం నిర్వహించబడునని ఆలయ ఈవో ఎం విక్రమ్ ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి తెలియజేశారు

# మైనంపల్లి డా. రోహిత్ రావు కు ఘన సన్మానం



మెదక్, ( 2024 డిసెంబర్ 14 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడిపూజ మహెూత్సవంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను అర్చకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గత చరిత్రను తుడి చేసే వారు చరిత్రహీనులు అవుతారు...

**రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే దిశగా ముఖ్యమంత్రి చేష్టలు...**
**అందరి సమన్వయం సహకారంతోనే ఆనాడు తెలంగాణ తల్లికి రూపకల్పన...**
**ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడింది...**
**అక్కరకు రాని పనులతో కాలక్షేపం చేసే దిశగానే కాంగ్రెస్ పాలన...**
**ఇచ్చిన హామీల అమలు పై దృష్టి పెట్టాలి...**
**భారత రాష్ట్ర సమితి పార్టీ నేత అడ్వకేట్ జేడి సుమన్**



మెట్ పల్లి డిసెంబర్ 14 (వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 9న ఆవిష్కరించిన విగ్రహన్ని తెలంగాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు భారత రాష్ట్ర సమితి పార్టీ నేత న్యాయవాది జేడి సుమన్ అన్నారు శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత చరిత్రను తుడిచి వేయాలనీ చూసే వారు చరిత్ర హీనులుగా మిగిపోతారన్నారు వట్టికోట ఆళ్వార్స్వామి దాశరథి తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని తమ కవితలు రచనల్లో తెలిపారని గుర్తు చేశారు దానికి అనుగుణంగా ఉద్యమనేత కేసీఆర్ తోపాటు ఉద్యమకారులు కవులు రచయితలు కళాకారులు అందరి సమన్వయంతో తెలంగాణ తల్లికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు ఇపుడు కాంగ్రెస్ గుర్తుతో ప్రభుత్వం రూపొందించిన ఆ తల్లి తెలంగాణ ప్రజలకు మింగుడుపడదన్నారు సంస్కృతీ సంప్రదాయాలకు జీవోలు ఉండవని స్పష్టం చేశారు గత విగ్రహం చూస్తే ఆరాధన భావం కలిగి అందరినీ ఆకర్షించే విధంగా ఒక దేవత మాదిరిగా రూపాంతరం పొందిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజకీయాల కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు మారుస్తూ తెలంగాణ గీతం కూడా మార్చడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు కేవలం రాజకీయ దురుద్దేశంతోనే విగ్రహం మార్పు జరిగిందని కెసిఆర్ పై ఉన్న కోపంతో కక్షపూరితంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మళ్లీ కొత్తగా తయారు చేయడం పట్ల ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొన్నదన్నారు ఉద్యమ కాలంలో ప్రజల గుండెల్లో ఉన్న వాటిని ఎవరు చెరిపి వేయలేరని హెచ్చరించారు ఈరాష్ట్రంలో ప్రజా సంక్షేమం కుంటుపడిపోతుందని ఇప్పటి వరకు ప్రజా సమస్యలు గాలికి వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు గతంలో ఉన్న సంక్షేమ పథకాల పేర్లు మార్పు చేయడం సొల్లు కబుర్లు చెప్పడానికి కాలం సరిపోతుందని ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అనవసరమైన పనులు చేస్తున్నారని ప్రశ్నించారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆరు మోసాలు 420 అబద్దాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికి ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని తుపాకీ రాముడు చెప్పే మాయ మాటలు ముఖ్యమంత్రి మానుకోవాలని ఆయన సూచించారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని లేని యెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఇలానే పాలనను కొనసాగించి కాలక్షేపం చేయాలని చూస్తే మీరు చేసే వికృత చేష్టలకు బిఆర్ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డు కట్టలు వేసి ప్రశ్నిస్తునే ఉంటుందని హెచ్చరించారు

# ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి)ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ తెలిపారు. శనివారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దిద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి అసంక్రమిత వ్యాధుల కేంద్రం, ఈసీజీ కేంద్రం, 13 కోట్లతో నిర్మించనున్న నాలుగు అంతస్థుల భవన నిర్మాణ భవనానికి శంకుస్థాపన, అంబులెన్స్ ఎా ఎ ా ఎా ని ్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించమని హెచ్చరించారు.

ఈ ప్రాంతం పరిశ్రమల ప్రాంతమని అంతేకాకుండా మంథని, పెద్దపల్లితో పాటు సమీప రాష్ట్రాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వైద్య సేవలకు వస్తుంటారని మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆ య ్ ు న ఆదేశించారు. మారుమూల ప్రాంతాలున్న ఈ జిల్లాలో వైద్య సేవల్లో ఏదేని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లాకు 2 ప్రాథమిక, 2 కమ్యూనిటి ఆసుపత్రులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం చెప్పింది చేస్తుందని కట్టుకథలు చెప్పే పరిస్థితి లేదని అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు ఉన్న ఏరియా అని ఈ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక వైద్య, ఆయుష్ కానీ ఎలాంటి ఇబ్బంది రాకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. అసంక్రామిత వ్యాధుల సేవలపై క్రమం తప్పక రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లా, మండల కేంద్రంలో ఎన్సీపీ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 400 వందల సబ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 130 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెరుగైన సేవలు అందించేందుకు 8 వేల మంది వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేశామని, ఇటీవల 441 సర్జన్లను, ఫుడ్ ఇన్స్పెక్టర్. పోస్టు లు భర్తీ చేసినట్లు స్పష్టం చేశారు. లోపాలు సరిచేసుకుని ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రులకు సౌకర్యాలు, డ్రగ్స్ ఎక్విప్మెంట్ కొరత రాకుండా ఇస్తామని తెలిపారు. ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు. స్టోర్ ఎల్లపుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ అందుబాటులో లేవన్న అంశం రావొద్దని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వైద్య సేవలపై ఫిర్యాదులు ఉన్నాయని సరిచేసుకోవాల్సిన బాధ్యత మీ పై ఉందని మంత్రి పేర్కొన్నారు. సేవలకు వచ్చే వారు పేషెంట్స్ కాదని మన కస్టమర్స్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 22 సెంట్రల్ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎమ్మారై సేవలు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సింగరేణి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డెడికేటెడ్ గా ఫ్యాషన్ గా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎలాంటి అవసరం ఉన్న ప్రభుత్వం తీరుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ శాసన సభ్యులు కోరిన విధంగా ప్రాథమిక, కమ్యూనిటి కేంద్రాలు, అంబులెన్స్ సేవలను మంజూరు చేస్తామని తెలిపారు. చిట్యాల ఆస్పత్రిలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రి పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ మృతదేహానికి పూలమాలు నివాళులు.

**- ఆర్మీ జవాన్ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**



ఖానాపురం డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ శివారు కోమటిపల్లితండాకుచెందిన సిఆర్పిఎఫ్ ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్ నాయక్ (38)చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందిన ఆర్మీ జవాన్ మృతదేహాన్ని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతదేహాన్ని శనివారం సందర్శించి మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఆర్మీ జవాన్ అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే పెద్ది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతి చెందిన ఆర్మీ జవాన్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతూ రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ గుగులోతు బాలునాయక్, మాజీ సర్పంచ్లు కాస ప్రవీణ్ కుమార్, భూక్య పద్మావతివెంకన్న, లావుడియా రమేష్ నాయక్, గూగులోతు సుమన్ నాయక్, గూగులోతు పద్మఅశోక్, నాయకులు ఎస్.కె మౌలానా, యాకూబ్ పాషా, వెండ్ల యాదగిరి, వేల్పుల లింగయ్య, ఆర్మీ సిబ్బంది, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఖానాపురం డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ శివారు కోమటిపల్లితండాకు చెందిన సిఆర్పిఎఫ్ ఆర్మీ జవాన్ గుగులోత్ రమేష్ నాయక్(38) విధి నిర్వహణలో అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందిన ఆర్మీ జవాన్ మృతదేహాని కాంగ్రెస్ పార్టీ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డిలు మృతదేహాన్ని సందర్శించి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మాజీ ఎంపీటీసీ మూడు ఫుల్ సింగ్,మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు రాజు, ఎస్కే లాల్ సాబ్, నాయకులు వాగ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న పోల్దాస్ నరేష్



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి): ఈ మధ్యకాలంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శాలిగౌరారం మండల పరిధిలోని తిరుమల రాయిని గూడెంకి చెందిన పోల్దాస్ నరేష్ ఎన్నికయ్యారు.తను ఎన్నికైన సందర్భంగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నాడు. ఈ సందర్భంగా నరేష్ ను సన్మానించి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో యువత కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచనలు చేశారని నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన మండల నాయకులు పడాల రమేష్, గందసిరి హరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి కృష్ణ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి ): ఇటీవల కాలంలో తొర్రూరు షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వెళ్లిన హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ప్రమాదశాత్తు కాలు ప్యాక్చర్ కావడంతో కొన్ని రోజుల నుండి ప్రజాసేవకు దూరం ఉ ండి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ప్రజల మధ్యకు మండలం మైలారం గ్రామానికి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి రాగా వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బేట బాబు శాల్వాతో సన్మానం చేశారు. అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య భార్య మాజీ డిసిసిబి డైరెక్టర్ చిర్ర ఉప్పలమ్మ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ప్రథమ చికిత్స చేసుకొని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న చిర్ర ఉ ప్పలమ్మను పాలకుర్తి నియోజకవర్గఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మీరు వెంట బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, మండల సీనియర్ నాయకులు ఉల్లెంగల నర్సయ్య, యాదగిరి, బీరం వెంకటీ రెడ్డి, రెంటల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మచ్చ కుమార స్వామి, మల్యాల నరసింహమూర్తి, కాంచనపల్లి వణిజరాని, అయితసాంబయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, చెడుపాక యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చిర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,

## డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీల మెనూను ప్రారంభించిన ఎమ్మెల్యే



నకిరేకల్, డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టి, బిసి మరియు మైనారిటీ వసతి గృహాలలో మరియు గురుకులాల్లో 7 సంవత్సరాల తరువాత 40% డైట్ ఛార్జిలను, 17 సంవత్సరాల తరువాత 200% కాస్మెటిక్ ఛార్జిలను పెంచినారు.. పెరిగిన చార్జీలకు అనుగుణంగా నూతన మెనూ ను ఈ రోజు మండల అధికారుల సమక్షంలో పండుగ వాతావరణములో కేతేపల్లి మండలం లోని మూసి దగ్గర గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి డైట్ మరియు కాస్మోటిక్ మెనూ ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్ టాయిలెట్స్ పరిశీలించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పాక్స్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, మండల విద్యాధికారి ఎ.రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ డి ధనమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు , ఎంపీ ఓ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘ భవన అభివృద్ధి పనులకు నిధుల మంజూరు...

- ప్రొసీడింగ్ పత్రాలు అందజేత...
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి పట్టణ యాదవ సంఘ భవన అభివృద్ధి పనులకు ఏస్ డి ఎఫ్ నిధుల నుండి నిధులు విడుదల చేపించి శనివారం అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను యాదవ సంఘ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు కోమిరెడ్డి విజయ్ అజాద్ ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవంలో విద్యాసాగర్ రావు



మేట్ పల్లి డిసెంబర్ 14 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ అనంతరం అదే గ్రామంలో ఊస్కెల రాజేందర్ నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శ



రాయపర్తి డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి):మండలం కాట్రపల్లి గ్రామంలో చేనబోయిన యాకయ్య తల్లి శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు కాట్రపల్లి తాజా మాజీ సర్పంచ్ బొనగిరీ ఎల్లయ్య ఎస్ ఆర్ ఆర్ గ్రూప్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పారుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం 15 కిలోల వంటనూనె అందజేశారు. పేదలకు ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే మానవత్వం ఉన్న శ్రీనివాస్ రెడ్డి అలాగే కాట్రపల్లి తాజా మాజీ సర్పంచ్ లిబొనగిరి ఎల్లయ్య కూడా పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ పేదలకు సహాయం చేయడంలో ముందుండి సహాయం చేస్తూ పేదల క్షేమమే తన క్షేమంగా భావిస్తూ పేదలకు సహాయం చేస్తున్న కాట్రపల్లి తాజా మాజీ సర్పంచ్ బొనగిరి ఎల్లయ్య , పారుపాటి శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ నాయక్, చేనబోయిన యాకయ్య, కత్తి సోమన్న, గిర్క సురేష్, అన్వర్. అన్వేష్, రాంపల్లి రాజాలు, బిక్షపతిలి తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి



(గద్వాల డిసెంబర్ 14 వుదయం ప్రతినిధి): ఆదిశేలాక్షేత్రం మల్దకల్ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని జిల్లా సెషన్స్ జడ్జి కే కుష కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు

## ఆదివాసి గ్రామాన్ని ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేయాలి, అధికారులతో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల

డిసెంబర్ 14 దమ్మపేట (వుదయం ప్రతినిధి): బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న పూసుకుంట గ్రామంలోని కొండ రెడ్ల గిరిజనులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం దమ్మపేట మండలంలోని పూసుకుంట గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశమై గ్రామానికి సంబంధించిన వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గండి ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం సమీపంలో అటవీ ప్రాంతంలో ఆదివాసీలు నివసిస్తున్న పూసుకుంట ఆదివాసీ గ్రామాన్ని ప్రత్యేక ప్రణాళికలతో అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి అందించాల్సిన మౌలిక వసతులతో పాటు వారు ఆర్థికంగా బలపడటానికి ఆధునిక వ్యవసాయం చేసే విధంగా ప్రోత్సహించి ఆయిల్ ఫామ్ మొక్కలు అందించి వ్యవసాయానికి నీటి వసతి కోసం ఐటీడీఏ ద్వారా ఉ చితంగా బోర్లు మోటార్లు సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ సౌకర్యం అందిస్తామన్నారు. 30 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు తీసుకుని త్వరలోనే గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తామన్నారు. బోర్ వెల్స్ వేయించి ఆయిల్ ఫామ్ మొ క్కలు వేసుకొని ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రైతులకు పనులు కల్పించి అంతర్ పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని, బోర్లు వేసుకున్న రైతులకు వెంటనే కరెంట్ సరఫరా అందించే విధంగా చూడాలని, వచ్చే సంవత్సరం జనవరి 31వ తేదీకి తప్పనిసరిగా ఈ గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని,



గ్రామంలోని యూత్ కు సంబంధించిన యువకులు ఇక్కడి పాఠశాలలో చదువుతున్న పిల్లలను ఐదవ తరగతి కాగానే వారిని ఆశ్రమ పాఠశాలల్లో గాని, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు.

ఈ గ్రామంలోని ప్రజలు జీవనోపాధి పెంపొందించుకోవడానికి కోరిన పనులను వెంటనే చేసెయ్యాలని, సంబంధిత అధికారులు మాట వినకపోతే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని గ్రామస్తులకు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు పోడు కొట్టుకున్న పివిటిజీ గిరిజన కుటుంబాలకు వారికి ఉపయోగపడే చెట్లు నాటించాలని, ఇండ్లు లేని వారికి ఇండ్లు తప్పనిసరిగా ఇప్పించాలని, అటవీ ఉత్పత్తులు సేకరించే గిరిజనులనుండి మధ్య దళారుల పాలు కాకుండా జిసిసి డిఆర్డిపో వాళ్ళు కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, డి ఆర్ డి ఓ విద్యా చందన, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఆర్డీవో మధు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

లింగాలబీడిసెంబర్ 14బీఉదయం ప్రతినిధిబీ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం వడ్డీలేని రుణాలను 500 కి గ్యాస్ సిలిండర్ ఉచిత బస్ ప్రయాణం బస్టాండ్ కూడాల్లో మహిళల చేత క్యాంటీన్ నిర్వహణ తదితర సంక్షేమ పథకాలను మహిళల కోసం ఎన్నో ప్రవేశపెట్టిన జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం లింగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ హౌసింగ్ మోడల్ భువన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన అనంతరం మహిళలకు 500 కే ఉచిత గ్యాస్ సిలిండర్ పత్రాలను అందించడం జరిగింది. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళ్లాలని వారికి సంబంధించిన కుటీర పరిశ్రమలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ముందుకు సాగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు డ్వాక్రా గ్రూప్ సంబంధించిన హారీలు వడ్డీ లేని రుణాలు తీసుకొని కులవృత్తులకు సంబంధించిన కుట్టుమిషన్లు,బుట్టలు ,పాల కేంద్రాలను తదితర వాటిని ఏర్పాటు చేసుకొని తమ కుటుంబాలు ఆర్థికంగా ముందుకు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో గూడు లేని నిరుపేదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా ఈ ప్రభుత్వం మొదటి విడతలో ఖాళీ స్థలం ఉన్న నిరుపేద వారికి ఐదు లక్షల రూపాయలు విడతలవారీగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ



పథకాలను పార్టీ నాయకులు ప్రజల ముందుకు తీసుకువెళ్లి వారికి చేరువ అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో పాలించిన పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయకుండా వారి నాయకులకు చెందిన వారి కుటుంబాలే లబ్ధి పొందడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఆ పాలకులు చేసిన అప్పులు కట్టలేక ప్రస్తుత ఈ ప్రభుత్వం ఇబ్బందులు పడుతూ వచ్చిన ఆదాయం మొత్తం మిత్తిలకే కట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా శాఖల నుంచి లాభాలను రాబట్టి నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా నిరంతరం పోరాడుతూ ముందుకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాసిల్దార్ ఆయా శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు పార్టీ ముఖ్య నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో డిగ్రీ కాలేజీ ఏర్పాటు.

**- ఎడ్యుకేషనల్ హబ్ గా పరకాల**

**- డిగ్రీ కాలేజీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

పరకాల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఐదు కోట్ల రూపాయల వ్యయం తో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపరకాలను ఎడ్యుకేషనల్ హబ్ గా డెవలప్ చేస్తానని అన్నారు.ఇప్పటికే నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూర అయిందని, ఇండోర్ స్టేడియం, నూతన లైబ్రరీ ఏర్పాటుచేస్తానన్నారు.విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,అలాగే ఇప్పటికే రెసిడెన్షియల్ స్కూల్ లకు 40 శాతం డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని అన్నారు. అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కలిగిస్తుందన్నారు.పేద విద్యార్థులకు అంతర్జాతీయ



ప్రమాణాలతో కూడిన విద్యా నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,వచ్చే అకాడమిక్ ఇయర్ లో ప్రారంభం చేయుటకు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పరకాల ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన:ఎమ్మెల్యే విజయుడు

(అలంపూర్ డిసెంబర్ 14 వుదయం ప్రతినిధి ): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయుడు శనివారం మానవపాడు మండల పరిధిలోని కలుకుంట్ల గ్రామానికి చెందిన పద్మావతమ్మ సిఎంఆర్ఎఫ్ ద్వారా 15,000 రూపాయల చెక్కును, ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన హనుమక్క కి సిఎంఆర్ఎఫ్ ద్వారా 16,500 రూపాయల చెక్కును, ధర్మవరం గ్రామానికి చెందిన సరోజమ్మ సిఎంఆర్ఎఫ్ ద్వారా 18,000 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ రెడ్డి,ఆత్మలింగారెడ్డి,అంజి,రాముడు,బీసన్న,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయం - అంతర్జాతీయం

## రాజ్యసభలో చైర్మెన్ వర్సెస్ ప్రతిపక్షనేత

న్యూఢిల్లీ:రాజ్యసభలో శుక్రవారం గందరగోళం నెలకొంది. చైర్మెన్ జగదీప్ ధన్కర్, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న చైర్మెన్ ధన్కర్ మాట్లాడుతూ గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసని అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్టు ధన్కర్ పేర్కొన్నారు. అయినా ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. చైర్మెన్ ధన్కర్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డనని, ఎలాంటి బలహీనతను ప్రదర్శించబోనని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసని, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదని తెలిపారు. రూల్స్ చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందని అన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానని తెలిపారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే, ధన్కర్ మధ్య మళ్లీ మాటలు పెరిగాయి. మీరు రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కొడుకునని ఖర్గే అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్టు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ బిడ్డను అని మీకు చెబుతున్నానని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎటువంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసని ధన్కర్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు తనను వ్యక్తిగతంగా బాధకు గురిచేస్తోందని ధన్కర్ అన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకురావడం తప్పు కాదు అని, కానీ రాజ్యాంగ వ్యతిరేకంగా ఆ ప్రక్రియ సాగుతోందని అన్నారు. ప్రతి రోజు చైర్మెన్‌పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తన ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని, అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ధన్కర్ తెలిపారు. ఆందోళన కొనసాగడంతో సభ సోమవారానికి వాయిదా పడింది.




## కేంద్రం వయనాడ్‌కు రిలీఫ్ ప్యాకేజ్ విడుదల చేయాలి

న్యూఢిల్లీ : గతకొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో అదానీ ముడుపుల వ్యవహారంపైనా, మణిపూర్ సంక్షోభంపైనా చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నా.. కేంద్ర ప్రభుత్వం చర్చకు పెట్టనివ్వడం లేదు. ఉభయ సభల్ని సజావుగా జరగనివ్వడం లేదు. ఈ నేపథ్యంలోనే నిన్న, ఈరోజు లోక్‌సభలో భారత రాజ్యాంగం 75 వార్షికోత్సవం సందర్భంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సభలో రాజ్యాంగం గురించి పలువురు సభ్యులు ప్రసంగించారు. బహుశా ఈరోజు భారత రాజ్యాంగంపై ప్రధాని మోడీ ప్రసంగించే అవకాశం ఉంది. మరోవైపు శనివారం ఉదయం పార్లమెంటు వెలుపల వయనాడ్ బాధితుల కోసం కేంద్రం రిలీఫ్ ప్యాకేజీని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ, పలువురు ఎంపీలు కలిసి 'జస్టిస్ ఫర్ వయనాడ్' అనే రాసిన బ్యానర్‌ను పట్టుకుని నిరసన తెలిపారు. కాగా, మరోవైపు రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కి, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో సభ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో 16-17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ జరగనుంది.

## ఇయుతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్న బ్రెగ్జిట్ మద్దతుదారులు

లండన్: యూరోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ బయటకు రావాలని 2016 రిఫరెండమ్‌లో ఓటేసిన వారిలో అత్యధికులు ఇప్పుడు ఆ సింగిల్ మార్కెట్‌తో అనుసంధానం కావాలని కోరుకుంటున్నట్లు తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. విదేశీ సంబంధాల యూరోపియన్ కౌన్సిల్ నిర్వహించిన ఈ అధ్యయనం తాలూకు నివేదికను రెండు రోజుల క్రితం విడుదల జేశారు. ఇయులో జనాభాపరంగా అయిదు అతి పెద్ద దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలండ్, స్పెయిన్ తోబాటు బ్రిటన్‌లో దాదాపు తొమ్మిది వేల మందిని సర్వే చేసినప్పుడు ఇయు, బ్రిటన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉండాలన్న డిమాండ గట్టిగా వినిపించిందని అది తెలిపింది.

ఇంగ్లీష్ చానెల్‌కు ఇరువైపలా ప్రజలు ఇయు-బ్రిటన్ మధ్య సంబంధాలను పునస్సమీక్షించాల్సిన అవసరముందనిఈ అధ్యయన నివేదిక పేర్కొంది. అలా అని ఇయులో బ్రిటన్ తిరిగి చేరిపోవాలనుట్లుగా భావించరాదని ఆ నివేదిక తెలిపింది. 2016 బ్రెగ్జిట్ రిఫరెండమ్‌లో 55 శాతం మంది ఇయు నుంచి బ్రిటన్ బయటకు రావాలను డిమాండ్‌కు మద్దతిచ్చారు.

## సామూహిక అత్యాచారం నెట్టింట వైరల్ 8 మంది నిందితులు అరెస్టు

అస్సాం : దేశంలో అత్యాచార ఘటనలు ఆందోళనకరంగా మారాయి. ఓ యువతిని సామూహిక అత్యాచారం చేసి ఆ ఘటన దృశ్యాలను సెల్ ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఉదంతం అస్సాంలో గత నెల జరిగింది. అయితే ఈ దృశ్యాలు పోలీసుల కంటపడటంతో వెంటనే 8మంది నిందితులను అరెస్టు చేశారు. దయచేసి ఈ దృశ్యాలను ఎవ్వరూ వైరల్ చేయొద్దు అని పోలీసులు అందరికీ విజ్ఞప్తి చేశారు. పోలీసుల కథనం మేరకు %ా% అస్సాం రాష్ట్రంలో గువాహటీలోని ఓ ఆలయ పరిసరాల్లో గత నవంబరు నెల 17వ తేదీన ఓ యువతిపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన నిందితులు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. అవికాస్తా వైరల్‌గా మారి పోలీసుల దృష్టికి వెళ్లడంతో అత్యాచారానికి పాల్పడిన 8 మంది నిందితులను అరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. అయితే, బాధితురాలు ఎవరు అనే విషయం తెలియాల్సి ఉంది. నిందితుల వయస్సు 18 నుంచి 23 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన సమయంలో నిందితులు మద్యం మత్తులో ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

ఈ సందర్భంగా ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయొద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి



న్యూఢిల్లీ: ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, కావ్య, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే శాఖ ప్రకటించిందని సీఎం తెలిపారు. ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని సీఎం వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది కాజీపేట వాసుల కల మాత్రమే కాదని.. యావత్ తెలంగాణ స్వప్నమని చెప్పారు. అలాగే వికారాబాద్-కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని రైల్వే మంత్రిని కోరారు. ఈ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూలన వెనుకబడి ఉన్న పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతో పాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ఈ మార్గంతో వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రిని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమ లగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల లైన్లను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. ఈ లైన్ నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతో పాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగు తుందని తెలిపారు. ఈ లైన్‌తో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సుల భతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పున్ణపరిశీలిం చాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు.

## హర్యానాలో 12 గ్రామాల్లో ఇంటర్నెట్ నిలిపివేత



హర్యానా : పంజాబ్, హర్యానా రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి (మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శంభు సరిహద్దుల నుంచి 101 మంది రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేపట్టనున్నారు. అయితే ఢిల్లీ రైతుల పాదయాత్ర చేపట్టబోయే కొన్ని గంటల ముందే హర్యానా ప్రభుత్వం ఇంటర్నెట్‌ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రైతుల ఆందోళనల రీత్యా గ్రామాల్లో ప్రజాశాంతి నెలకొల్పడం కోసం హర్యానాలోని అంబాలా జిల్లాలో 12 గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది. డిసెంబర్ 17 వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేస్తున్నట్లు హెూం శాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, రైతులు సంఘాలు ఇచ్చిన ఆందోళన పిలుపు మేరకు అంబాలా జిల్లాలో ఆందోళనలు, ఉద్రిక్తత వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని హర్యానా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సిఐడి, డిప్యూటీ కమిషనర్ అంబాలా జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొన్నాయి. రైతుల ఆందోళనల వల్ల ఉద్రికత్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున అంబాలాలోని దంగ్‌దేహ్రీ, లె%ఎ%ఘర్, మనక్‌పూర్, దడియానా, బారి ఘేల్, ఛోటీ ఘేల్, లార్సా, కాలు మజ్రా, దేవి నగర్ (హీరా నగర్, నరేష్ విహార్), సద్దోపూర్, సుల్తాన్‌పూర్, కక్రు గ్రామాల్లో ప్రజాశాంతికి విఘాతం కలిగించకూడదనే ఉద్దేశంతో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలివేస్తున్నట్లు హెూంమంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 17తేదీ రాత్రి 11.59 నిమిషాల వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంఎస్‌పి చట్టబద్ధమైన హామీపై తమతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆందోళన వల్ల ఈ నెలలోనే హర్యానా ప్రభుత్వం 6 నుంచి 9వ తేదీ వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది.

## ఢిల్లీ పాఠశాలకు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ: ఢిల్లీ పాఠశాలకు శనివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఈ వారం దేశ రాజధానిలోని పాఠశాలలకు బెదిరింపు ఇమెయిల్‌లు పంపడం మూడవసారని అధికారులు తెలిపారు. ఉదయం 6:09 గంటలకు ఆర్కే పురం వద్ద బాంబు బెదిరింపు గురించనట్లు తమకు కాల్ వచ్చిందని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ అధికారి తెలిపారు. అగ్నిమాపక శాఖ, స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్‌లు మరియు బాంబు డిటెక్షన్ బృందాలు పాఠశాలకు చేరుకుని సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయని అధికారి తెలిపారు. అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని, అయితే సోదాలు జరుగుతున్నాయని పోలీసు అధికారి తెలిపారు. శుక్రవారం దాదాపు 30 పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వాటి ప్రాంగణంలో బహుళ ఏజెన్సీ శోధనను ప్రారంభించింది. దీనికి ముందు సోమవారం కనీసం 44 పాఠశాలలకు ఇలాంటి ఇమెయిల్‌లు వచ్చాయి. సోదాల్లో అనుమానాస్పదంగా ఏమీ కనిపించకపోవడంతో పోలీసులు ఆ బెదిరింపులను బూటకమని ప్రకటించారు.

## రాజ్యాంగమే రక్షణ కవచం ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో మార్చేకుట్ర

న్యూఢిల్లీ: దేశానికి రాజ్యాంగం ఒక రక్షణ కవచమని, దాన్ని బద్దలు కొట్టేందుకు గత పదేండ్లుగా కేంద్రం చేయని ప్రయత్నమంటూ లేదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శుక్ర వారం లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆమె మాట్లాడారు. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించిన ప్రియాంకా గాంధీ కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. 'రాజ్యాంగం దేశానికి ఒక సురక్షా కవచం. ఇది దేశ పౌరులకు రక్షణ కల్పిస్తుంది. న్యాయం చేస్తుంది. హక్కులను కాపాడుతుంది. పౌరుల ఐక్యమత్యం, భావ ప్రకటనా స్వేచ్ఛకు కవచం. ఇలాంటి రక్షా కవచాన్ని బద్దలు కొట్టేందుకు బీజేపీ గత పదేండ్లుగా అన్ని రకాల ప్రయత్నాలూ చేయడం బాధాకరం' అని అన్నారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న వాళ్లు చాలా పెద్దమాటలే చెబుతూ, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమనే కవచానికి తూట్లు పొడుస్తున్నారని తప్పుపట్టారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు. 'రాజ్యాంగం దేశ పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భరోసా ఇస్తుంది. అలాంటి రాజ్యాంగాన్ని బద్దలు కొట్టేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారు. ప్రయివేటీకరణతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోన్నది' అని ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపించారు. కులగణన విషయంలో కేంద్ర సర్కారు అనుసరిస్తున్న వైఖరిపై కూడా ఆమె మండిపడ్డారు. గతంలో కులగణన ఎందుకు చేపట్టలేదని పాలకులు ప్రశ్నిస్తున్నారని, ప్రస్తుతం గురించి అడుగుతుంటే గతం సంగతి దేనికని ఆమె ప్రశ్నించారు. కులగణన జరపకుండా కేంద్రం తప్పించుకుంటోందని విమర్శించారు. కులగణన ఇప్పటి అవసరమని, విధానాల రూపకల్పనకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 'దేశంలో ప్రతి దానికీ బీజేపీ ప్రభుత్వం నెహ్రూ హయాం గురించే మాట్లాడుతోంది. నెహ్రూ హయాంలో అదెందుకు చేయలేదు? ఇదెందుకు చేయలేదని అంటోంది. అధికారంలో లేకున్నా, బతికి లేకున్నా దేశం పూర్తి బాధ్యత నెహ్రూదేనా..?' అని ప్రియాంకా గాంధీ కేంద్ర సర్కారును నిలదీశారు. 'ప్రతిదానికి నెహ్రూ పేరు ఎత్తేవాళ్లు.. దేశం కోసం వాళ్లు ఏం చేస్తున్నారో చెప్పగలరా?' అని ప్రశ్నించారు. దేశంలో జరిగే అన్నింటికీ నెహ్రూనే కారణమని బీజేపీ మాట్లాడుతోందని, ఆయన జ్ఞాపకాలను చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటం, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను ఎవరూ చెరిపివేయలేరని అన్నారు. గత పదేండ్లలో దేశ ప్రగతి కోసం ఏం చేశారో, ఇప్పుడేం చేస్తున్నారో ప్రస్తుత పాలకులు మాట్లాడాలని తెలిపారు. ఇది సంవిధాన్ అని, సంఘ్ బుక్ కాదని విమర్శించారు.

## ప్రపంచ వ్యాప్తంగా 54 మంది జర్నలిస్టులు మృతి

పారిస్ : ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాదిలో 54 మంది జర్నలిస్టులు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు లేదా వారి వృత్తి కారణంగా మృతి చెందారు. వారిలో మూడో వంతు ఇజ్రాయిల్ సైన్యం చేత చంపబడ్డారని గురువారం రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్ (ఆరెస్ఎఫ్) ప్రచురించిన వార్షిక నివేదికలో పేర్కొంది. పత్రికా స్వేచ్ఛ, ఎన్జీఓల సమాచారం ప్రకారం ఈ సంవత్సరంలో 18 మంది జర్నలిస్టుల మరణాలకు ఇజ్రాయిల్ సాయుధ దళాలు కారణమ య్యాయని తెలిపింది. గాజాలో 16 మంది, లెబనాన్‌లో ఇద్దరు మృతి చెందినట్టు పేర్కొంది. పాలస్తీనా జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన దేశంగా, గత ఐదేండ్లలో (డిసెంబర్ 1 వరకు) ఇతర దేశాల కంటే ఎక్కువ మరణాల సంఖ్య నమోదైందని ఆర్ఎస్ఎఫ్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. "జర్నలిస్టులపై ఇజ్రాయిల్ సైన్యం చేసిన యుద్ధ నేరాల"పై ఆ సంస్థ అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసీసీ)లో నాలుగు ఫిర్యాదులను దాఖలు చేసింది. అక్టోబరు 2023లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి గాజాలో మొత్తం 145 మందికిపైగా జర్నలిస్టులు మరణించారని, వారిలో 35 మంది విధుల నిర్వహణలో మరణించారని ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 104 మంది జర్నలిస్టులు మరణించారని, వారిలో సగానికిపైగా గాజాలో ఉన్నారని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐ.ఎఫ్.జె) మంగళ వారం ప్రచురించిన ప్రత్యేక నివేదికలో పేర్కొంది. వృతులను లెక్కించడంలో ఉపయోగించే రెండు వేర్వేరు పద్ధతుల కారణంగా ఐ.ఎఫ్.జె, ఆర్ఎస్ఎఫ్ మధ్య గణాంకాలు విభిన్నంగా ఉంటాయి. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టులకు హాని చేస్తుందనే నివేదికను ఖండిం చింది. అయితే సైనిక వైమానిక దాడుల్లో కొందరు మరణించారని అంగీకరించింది. ఆర్ఎస్ఎఫ్ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 1 నాటికి ప్రపంచవ్యాప్తంగా 550 మంది జర్నలిస్టులు అరెస్టు చేశారు. గత ఏడాది 513 మందిని అరెస్టు చేశారు.

## ఢిల్లీలో తగ్గిన ఉష్ణోగ్రతలు



న్యూఢిల్లీ: శనివారం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 8 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడిందని వాతావరణ కార్యాలయం తెలిపింది. గురువారం నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 4.5ీ సెల్సియస్‌కు పడిపోవడంతో ఈ శీతాకాలంలో కనిష్ట ఉష్ణోగ్రతను నమోదు చేసింది. ఇదిలా ఉండగా, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) ప్రకారం, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) ఉదయం 'పూర్ కేటగిరీ'లో కొనసాగింది. సిపిసిబి ప్రకారం, ఢిల్లీలో శనివారం ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 212గా ఉంది. ఢిల్లీలోని అలీపూర్, ఆనంద్ విహార్, బవానా మరియు చాందినీ చౌక్‌లలో ఎక్యూఐ వరుసగా 205, 249, 278 మరియు 168గా నమోదైంది. ద్వారకలో సెక్షన్ 8 ఎక్యూఐ 212, నెహ్రూ నగర్‌లో 247, ఐజిఐ ఎయిర్‌పోర్ట్ (టి3) 247, రోహిణి 253, పూసా 242, ముండ్కా 264 వద్ద నమోదయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రత 23ీ సెల్సియస్ వద్ద స్థిరపడే అవకాశం ఉందని వాతావరణ కార్యాలయం పేర్కొంది.

## ఎల్‌కే అద్వానీకి అస్వస్థత

న్యూఢిల్లీ: బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ ఆరోగ్యం క్షీణించింది. ఆయన ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అపోలో వర్గాలు తెలిపాయి. త్వరలో మెడికల్ బులెటిన్ విడుదల కానుంది. 97 ఏళ్ల అద్వానీ చాలా కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. గత 4-5 నెలల్లో ఆయన నాలుగోసారి ఆసుపత్రిలో చేరారు. అంతకుముందు ఆగస్టు నెలలో ఆయన ఆసుపత్రిలో చేరారు. జూలై 3న ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. అంతకుముందు జూన్ 26న ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అతన్ని న్యూరాలజీ విభాగం అబ్జర్వేషన్‌లో ఉంచారు. మరుసటి రోజు అతనికి చిన్న సర్జరీ జరిగింది. కొంత సమయం తర్వాత డిశ్చార్జి అయ్యారు. ఎల్‌కే అద్వానీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇన్నిరోజులు తన ఇంట్లోనే ఉంటూ ఏ పబ్లిక్ ఈవెంట్ లో పాల్గొనకుండా ఉండడానికి కారణం ఇదే.

# చక్కని ఆరోగ్యం

## ఈ రోటీ తింటే షుగర్ సమస్యకి చెక్ పెట్టినట్లే....

ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ చాలా మందిని పట్టి పీడిస్తుంది. షుగర్ సమస్య చాలా మంది జనాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. డయాబెటిస్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇది నయంకాని వ్యాధి, ఈ వ్యాధి ఉన్న ప్రతిఒక్కరు రక్తంలోని చక్కెర స్థాయిలను బాలన్స్ చేయడం ఒక్కటే దీనికి మార్గం. అలా బాలన్స్ చేయడంలో వారు తీసుకునే ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇలా షుగర్ వ్యాధిని తగ్గించుకోవడానికి లేదా అదుపులో పెట్టుకోవడానికి స్టఫ్ట్ రోటీని తినండి. కచ్చితంగా షుగర్ వ్యాధి తగ్గిపోతుంది..

కావాలసిన పదార్థాలు... రాగి పిండి– 1/2 కప్పు , గోధుమ పిండి– 1/2 కప్పు , నీరు తగినంత, ఉప్పు రుచికి సరిపడేంత తీసుకోవాలి... స్టఫింగ్ కోసం...కాకరకాయ (తరిగిన) – 1 టేబుల్ స్పూన్, మెంతి ఆకులు (తరిగిన) – 2 టేబుల్ స్పూన్లు, బచ్చలికూర (తరిగిన) – 2 టేబుల్ స్పూన్లు, కాలీఫ్లవర్ (తురిమిన) – 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి (చిన్నగా తరిగినది) – 1 స్పూన్, అల్లం (తరిగిన) – 1/2 స్పూన్, ఉప్పు– రుచికి సరిపడినంత, నూనె – 1 స్పూన్



తయారు చేయు విధానం... రాగిపిండి అర కప్పు , గోధుమ పిండి అరకప్పు తీసుకోని తగినంత నీళ్లు, ఉప్పు వేసి బాగా మెత్తగా అయ్యేవరకు కలపండి. మీకు కావాలనుకున్న సైజులో పిండిని గుండ్రంగా చేసి పక్కన పెట్టుకోండి. ఇక స్టఫింగ్ కోసం తీసుకున్న కూరగాయలు అన్నింటిని, అల్లం, పచ్చిమిర్చి మరియు ఉప్పు లను వేసి మెత్తగా కలపండి. ఇప్పుడు విభజించిన పిండిలో ఒక భాగాన్ని బాల్ లాగా చుట్టండి. ఈ బాల్ మధ్యలో కొంత స్టఫ్ ను పెట్టండి. పిండిని అన్ని వైపుల నుండి మడిచి మూసివేయండి.

చిటికెడు నూనెను ఉపయోగించి స్టఫ్ మొత్తం రోటీ లోపల కవర్ అయ్యేలా గుండ్రంగా చెయ్యండి. కొంచెం పిండి ఉపయోగించి రోటీ చెయ్యండి. ఒక నాన్ స్టిక్ పాన్ మీద నెయ్యి లేదా నూనెతో కాల్చండి. విభజించిన పిండితో మిగిలిన రోటీలు చెయ్యండి. ఇక రోటీలను తినండి ఖచ్చితంగా షుగర్ వ్యాధి తగ్గిపోతుంది. డయాబెటిస్ కి ఉపయోగపడే, పౌష్టికమైన స్టఫ్ట్ రోటీలను మీరు కూడా ప్రయత్నించండి.

## నిమ్మరసాన్ని ఇలా తాగడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో..



నిమ్మకాయ రంగు అంటే చాలా ఇష్టం ..ఇకపోతే రుచికి పుల్లగా ఉన్న ఈ నిమ్మను చూస్తే ఎవరికైనా నీళ్లు ఊరిపోవాల్సిందే.. అలాంటి నిమ్మకాయను బిరియాని నుంచి సలాడ్ వరకు అన్నిట్లో వాడతారు.. ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎక్కువగానే ఉన్నాయని అంటున్నారు వైద్య నిపుణులు.. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పుల్లగా ఉన్న ఈ నిమ్మ వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలుస్తోంది.. ఎన్నో అధ్యయనాలు నిమ్మ పై పరిశోధనలు జరిపి ఎన్నో ఆరోగ్య సూత్రాలను తెలిపారు. శరీరంలో పేరుకు పోయిన అధిక కొవ్వును నిమ్మ ఇట్లే కరిగిస్తుంది..అధిక బరువుతో బాధ పడే వారు నిమ్మరసం తాగితే రక్తసరఫరా మెరుగుపడటంతో పాటు గుండె సంబంధిత సమస్యలు దూరమవుతాయి. మధుమేహంతో బాధ పడే వాళ్లు నిమ్మరసం తాగితే షుగర్ లెవెల్స్ అదుపులోకి వస్తాయి. మానవ శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను ఈ నిమ్మరసం ఇట్లే తొలగిస్తుంది.

. కడుపులో తిప్పడం లేదా షుగర్, బిపి లెవెల్స్ తగ్గినప్పుడు కాసింత నిమ్మరసం తీసుకుంటే వెంటనే ఉపశమనం పొందవచ్చు. శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తుంది.. ఇకపోతే చర్మ రక్షణకు కావలసిన విటమిన్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి.. సి విటమిన్ తో పాటుగా మరి కొన్ని నిమ్మలో ఉంటాయి.. అందుకే నిమ్మ జాతి కాయలు అన్నీ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి..రోజూ నిమ్మరసం తాగితే మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుంది. వయస్సు పెరిగినా ముడతలు పడకుండా చేయడంలో నిమ్మరసం సహాయపడుతుంది. కలుషిత నీరు తాగి అనారోగ్యం బారిన పడితే నిమ్మరసం తాగితే ఉపశమనం కలుగుతుంది. నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ చిన్న చిన్న రాళ్లను కరిగిస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండటం వల్లే వైద్యులు నిమ్మరసం తాగాలని సూచిస్తూ ఉంటారు. కడుపులో మంట, మొదలగు జీర్ణాశయానికి సంబందించిన సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే రోజులో ఒకసారి కాసింత నిమ్మరసం తీసుకుంటే మంచిదని అంటున్నారు..

## జుట్టు మందంగా, మెరిసేలా మెంతిని వాడండి



జుట్టు యొక్క మంచి పెరుగుదల చెడు జుట్టును నయం చేయడానికి మెంతులను ఉపయోగించడం అవసరం. చుండ్రు ఉచ్ఛ్వాసంతో పాటు, మెంతులు కూడా జుట్టుకు బలాన్ని ఇస్తాయి. మెంతి వాడకం తెల్ల జుట్టు నుండి బట్టతల వరకు సమస్యలను తొలగిస్తుంది. ఈ రోజుల్లో కాలుష్యం నిండిన వాతావరణం, ఒత్తిడి, హార్మోన్ల మార్పు లేదా అనేక ఇతర సమస్యల వల్ల జుట్టు రాలడం సర్వసాధారణమైంది. ఈ కారణంగా మీ జుట్టు రాలడం, సన్నబడటం, అకాల తెల్లబడటం సమస్య వేగంగా పెరుగుతోంది.

అటువంటి పరిస్థితిలో, మెంతులు వాడటం వల్ల మీ జుట్టు మందంగా ఉంటుంది.

మెంతులు మీ జుట్టుకు ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోండి. కరివేపాకును 2 టేబుల్ స్పూన్లు నానబెట్టి మెంతులు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ పేస్ట్ ను జుట్టుకు అప్లై చేసిన కొద్ది నిమిషాల తరువాత షాంపూతో కడగాలి. రోజూ వాడటం ద్వారా జుట్టు రాలడం సమస్యను అధిగమిస్తారు. మెంతి గింజలను 1 కప్పులో రాత్రిపూట నానబెట్టండి. ఉదయం, దీన్ని రుబ్బు మరియు 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం మరియు 2 టేబుల్ స్పూన్లు పెరుగు కలపాలి. తరువాత జుట్టు మీద అప్లై చేసి 30 నిమిషాలు అలాగే ఉంచండి. ఆ తర్వాత జుట్టును షాంపూతో కడగాలి. ముసుగు వారానికి 2 సార్లు వాడండి. ఇది చుండ్రు సమస్యను పరిష్కరిస్తుంది.

మెంతి పొడిని వారానికి 2 సార్లు రాయండి. మీ జుట్టు పొడిగా మరియు పొడిగా ఉంటే, అప్పుడు మెంతి గింజలను రుబ్బు మరియు అందులో కొబ్బరి లేదా బాదం నూనె కలపాలి. ఇది జుట్టు మెరిసే మరియు మృదువైనదిగా చేస్తుంది. జుట్టు మందంగా ఉండటానికి, మెంతి గింజల పొడి తయారు చేసి, కొబ్బరి లేదా ఆలివ్ నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మీద పూయండి మరియు కొంత సమయం తరువాత కడగాలి. మెంతి గింజలను ఉపయోగించి జుట్టు తక్కువ తెల్లగా ఉంటుంది. జుట్టు యొక్క కండిషనింగ్ చాలా ముఖ్యం. కండిషనింగ్ జుట్టును మృదువుగా, మృదువుగా మెరిసేలా చేస్తుంది. మెంతులను రాత్రిపూట నానబెట్టి ఉంచండి మరియు ఉదయం పేస్ట్ చేయండి. జుట్టులో పెట్టిన తర్వాత కడగాలి. ఈ నేచురల్ కండీషనర్ మార్కెట్లో లభించే ఇతర కండీషనర్ల కన్నా మంచిది.

## మీరు కొన్న తేనె అసలుదా, కల్తీ జరిగినదా.. ఇలా గుర్తించండి..!



కరోనా నేపథ్యంలో ప్రస్తుతం జనాలందరూ తమ శరీర రోగ నిరోధక శక్తిని పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే వారు నిత్యం అనేక రకాల పదార్థాలను తీసుకుంటున్నారు. వాటిల్లో తేనె కూడా ఒకటి. తేనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దగ్గు, జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో తేనె బాగా ఉపయోగపడుతుంది. భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తేనెను ఉపయోగిస్తున్నారు. అయితే తాజాగా పలు ప్రముఖ బ్రాండ్లు అమ్ముతున్న తేనెపై వివాదం నెలకొంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) చేపట్టిన పరీక్షల్లో మన దేశంలోని పలు ప్రముఖ బ్రాండ్లు అమ్మే తేనెలలో చాలా వరకు కల్తీవే ఉన్నాయని గుర్తించారు. అయితే తేనె అనే కాదు నిజానికి మనం ఏ పదార్థం అయినా సరే కల్తీ అయ్యేవి వాడకూడదు. వినియోగదారులుగా మనం పెట్టే డబ్బుకు అసలైన పదార్థాలను వాడే హక్కు ఉంటుంది. దీనిపై అవసరం అయితే మనం కన్‌జ్యూమర్ ఫోరంకు కూడా వెళ్లవచ్చు. అయితే తేనె విషయానికి వస్తే మనం వాడే తేనె అసలుదేనా, కల్తీ జరిగిందా? అనే విషయాన్ని మనం సులభంగా తెలుసుకోవచ్చు. అందుకు కింద సూచించిన టిప్స్ పాటించాలి. అవేమిటంటే.. తేనె కల్తీ జరిగిందా లేదా అన్న విషయాన్ని వెనిగర్ సులభంగా గుర్తిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా వెనిగర్ కలపాలి. అనంతరం అందులో తేనె వేయాలి. ఆ మిశ్రమంలో నురుగు మొదలవుతుంది. అలా వస్తే ఆ తేనె నకిలీదని గుర్తించాలి. నురుగు రాకపోతే ఆ తేనె ఒరిజినల్ అనే విషయాన్ని గ్రహించాలి. స్వచ్ఛమైన తేనెను నీటిలో కలిపితే పూర్తిగా అందులో కరిగేందుకు టైం పడుతుంది. అలా కాకుండా మీరు కొన్న తేనె వెంటనే నీటిలో పూర్తిగా కలిస్తే దాన్ని నకిలీ తేనెగా గుర్తించాలి. అదేవిధంగా నీటిలో కలిపినప్పుడు తెల్లని మిశ్రమం గనక కనిపిస్తే అప్పుడు కూడా తేనెలో కల్తీ జరిగిందని తెలుసుకోవాలి. తేనెలో ఒక అగ్గిపుల్ల లేదా కాటన్ బడ్‌ను ముంచి వెలిగించాలి. మంట వస్తే ఆ తేనె అసలుదని తెలుసుకోవాలి. అలా కాకుండా కాలిపోతే అది నకిలీ తేనె అని గుర్తించాలి.

## కార్తీక పురాణం -23వ అధ్యాయం



అగస్త్య ముని పల్కెను. అత్రి మునీంద్రా! పురంజయుడు యుద్ధమందు జయమొందిన తర్వాత ఏమి చేసెనో నాకు దెలియజెప్పుము. అత్రి పల్కెను. శత్రు బాధారహితమైన అయోధ్యా పట్టణమందు పురంజయ మహారాజు సమస్త ధనుర్ధారులలో శ్రేష్ఠుడై ఇంద్రతుల్య పరాక్రమవంతుడై సత్యవాదియు, సదాశుచియు, దాతయు, భోక్తయు, ప్రియవాదియు, రూపవంతుడును, అమిత కాంతియుతుడును, సమస్త యజ్ఞకర్తయును, బ్రాహ్మణ ప్రియుడును, ధనుర్వేదమందు వేదములందు శాస్త్రములందు ప్రవీణుడును, పూర్ణిమ చంద్రుడు జనులకు వలె స్త్రీ ప్రియుడును, సూర్యుడు వలె చూడ శక్యముగాని వాడును, శత్రువులను శిక్షించు వాడును, హరిభక్తి పరాయణుడును, బలయుతుడును, కామక్రోధలోభ మోహ మద మాత్సర్యములను జయించిన వాడును, కార్తిక వ్రతము చేత పాపములన్నియు నశింపజేసి కొనిన వాడై యుండెను. ఇట్లున్న పురంజయునకు విష్ణు సేవయందు బుద్ధి జనించి హరిని ఎట్లారాధింతును? ఏ దేశమందు ఏ మాసమందు ఏ క్షేత్రమందు సుఖముగా ఆరాధింతును? ఇట్లని చింతించుచున్న రాజుకు ఆకాశవాణి యిట్లనియె.

ఓ పురంజయా! శీఘ్రముగా కావేరికి పొమ్ము. అచ్చట శ్రీరంగమను దివ్యక్షేత్రమున్నది. అచ్చట శ్రీరంగనాథుడు వసించి యున్నాడు. కాబట్టి సంసారచ్ఛేదమును జేయువాడగు శ్రీరంగ నిలయుని సేవిన్చుమని చెప్పి ఊరకుండెను. ఆ మాట విని రాజు అయోధ్యా పట్టణమును విడిచి తన చతురంగ బలములతోను అనేక క్షేత్రములను తీర్థములను జూచుచు కావేరీ మధ్యనున్న శ్రీరంగము చేరెను. కార్తికమాసమంతయు అచ్చట ఉంది కావేరీ మధ్యము, నివాసముగా గలవాడిన శేష శాయియయిన విశ్వమంగళుడైన శ్రీరంగనాథ స్వామిని పూజించుచు కార్తిక వ్రతమును శాస్త్రోక్తముగా జేసెను. కృష్ణా, కృష్ణాయని గానము చేయుచు గోవిందా, వాసుదేవా యని నిరంతరమూ కీర్తించుచు, విష్ణు పూజా పరాయణుడై స్నాన దాన జప హోమములు దేవాభిషేకములు చేయుచు శేషశాయి శ్రీరంగనాథుని విధియుక్తముగా ఆరాధించి మాసమంతయు ఇట్లు వ్రతము సల్పి మాసాంతమందు ఉద్యాపన చేసి తన పట్టణమును గురించి బయలుదేరెను. మధ్యనున్న దేశములను జూచుచు సమృద్ధమైన తన దేశమునకు పోయి అందున్న అయోధ్యా పట్టణమును జూచెను. ఆ అయోధ్య అనేక రాష్ట్రములకు అలంకారమై సంతోషముతోను, పుష్టితోను గూడిన జనులు గలిగినదియు, దృఢముగా నున్న యంత్రములు గడియలు గలిగినదియు అగడ్తలు గలిగినదియు, గుర్రములతోను, ఏనుగులతోను, రథములతోను నిండియున్నదియు, గృహ గోపురముల వెంట వీధులు గలిగినదియు, అనేక వర్ణములు గల పతాకములు గలదియు, వాయువుచేత చలింప జేయబడుచున్న పతాకములు గలదియు, అనేక భటులు కలదియు అనేక దేశ వాసులతో గూడినదై యుండెను. అచ్చట స్త్రీలు సుందరులును, హంసల వలే, ఏనుగుల వలె నడుచు వారును, చెవుల వరకునుండు విశాల నేత్రములు గలవారును, గొప్ప పిరుదులు గలవారును, సన్నని నడుము గలవారును, బలిసిలావుగా వున్న కుచములు గలవారును, మంచి వస్త్రములు గలవారును, సమస్త భూషణ భూషితలుగా నుండిరి. అచ్చటి వేశ్యలు సంగీతమందు, నృత్యమందు నిపుణులును, సౌందర్యముతోను, లావణ్యముతోను గూడియున్న వారును, నిత్యమానంద యుక్తులు, మదోన్మత్తులును సమస్త స్త్రీ గుణ భూషితలై చూచుటలోను, మాట్లాడుట లోను బహు నేర్పరులై సభలలోను రాజమార్గముల లోను రచ్చలలోను ఆటలాడుచుండువారి యుండిరి.

అచ్చట కుల స్త్రీలు గుణవంతులై సర్వాభరణ భూషితలై పాతివ్రత్య పరాయణలై యుండిరి. ఓ అగస్త్య మునీంద్రా అచ్చటి మనుజులందరు తమ తమ వర్ణాశ్రమ ధర్మములందు ఉండిరి. పురంజయుడిట్లున్న పట్టణమును జూచి సంతోషించెను. 'యధారాజా తథా ప్రజా' అను న్యాయమును బట్టి రాజు న్యాయ వర్తనుడైన ప్రజలును న్యాయమందే యుందురు గదా! పురజనులందరును రాజు వచ్చుటను విని వేలవేలు గూడి ఎదుర్కొనిరి. రాజు మీద పేలాలు పుష్పములు చల్లిరి. రాజు పట్టణమును బ్రవేశించి తన యింటి ముందు ప్రవేశించినది మొదలు ధర్మ యుక్తముగా భూమిని పరిపాలించెను.

తరువాత కుమారులు మనుమలు గలవాడై అనేక భోగములననుభవించి చివరకు కుమారునికి రాజ్యభారమును అప్పగించి తన భార్యతో కూడా వనమునకు పోయి వానప్రస్థాశ్రమమవలంబించి కార్తి వ్రతమును విడువక చేయుచు హరిభక్తిని స్థిరముగా చేసి దానిచేత వైకుంఠ లోక వాసియై సుఖముగా నుండెను. అగస్త్య మునీంద్రా! కార్తిక వ్రతము మహా మహిమ గలది. ఈ కార్తిక ధర్మము హరికి ప్రియకరము. కార్తిక వ్రతమును జేయువాడు పరమ పదమును బొందును. అవశమై చేసినను ఉత్తమగతి పొందును. సమస్త సౌఖ్యములను యిచ్చునదియు, కలికల్మష నాశకారియు నైన కార్తిక వ్రతమును జేయని మనుష్యుడు దుఃఖమును బొందును. హరిభక్తి యుక్తుడై శుచితో ఈ అధ్యాయమును వినువాడు సమస్త పాతకములను నశింపజేసికొని పునరావృత్తి రహితమైన మోక్షమును పొందును.

## లలితా సహస్రనామం పుట్టిన చోటు!



ప్రతి క్షేత్రానికీ తనదైన ప్రత్యేకత ఉంటుంది. అయితే తమిళనాడులోని తిరుమీయచూరు అనేక విశేషాల సమాహారం. శ్రీహరి వాహనమైన గరుత్మంతుడు, సూర్యుడి రథ సారథి అనూరుడు, రామాయణ గాథలోని వాలి సుగ్రీవులతో పాటు శనీశ్వరుడు, యముడు కూడా ఇక్కడే జన్మించారనీ, దివ్యమైన లలితా సహస్రనామం ఆవిర్భవించిన ప్రదేశం ఇదేనని స్థలపురాణం చెబుతోంది. దాని ప్రకారం... పూర్వం దేవతలనూ, మునులనూ పండాసురుడనే రాక్షసుడు హింసిస్తూ ఉండేవాడు. అతని బాధ తప్పించాలని అమ్మవారిని వారు శరణు కోరారు. అప్పుడు శ్రీచక్ర రథంపై రౌద్రమూర్తిగా దిగివచ్చిన ఆదిపరాశక్తి ఆ రాక్షసుణ్ణి సంహరించింది. తన రౌద్రం శాంతించడానికి ఆమె తిరుమీయచూరు ప్రాంతంలో తపస్సు చేసింది. వాగ్దేవతలను సృష్టించి, తనను స్తోత్రం చేయమని ఆదేశించింది. ఆ వాగ్దేవతలు పలికిన అమ్మవారి నామాలే శ్రీ లలితా సహస్రనామంగా రూపుదిద్దుకున్నాయి. శ్రీ లలితాంబికగా ఇక్కడ అమ్మవారు కొలువయింది. ఈ ఆలయంలో శివుడు మేఘనాథస్వామిగా దర్శనమిస్తాడు.

అమ్మవారు అలిగి, ముఖం పక్కకు తిప్పుకొంటే, స్వామివారు బుజ్జగిస్తున్నట్టు ఒక విగ్రహం ఈ ఆలయంలో కనిపిస్తుంది. మరెక్కడా కనిపించని ఇలాంటి విగ్రహం వెనుక ఆసక్తికరమైన కథలున్నాయి. కశ్యప ముని, ఆయన భార్యలు వినత, కద్రువ సంతానం కోసం శివుడిని వేడుకున్నారు. వినత, కద్రువులకు చెరో గుడ్డునూ శివుడు ఇచ్చి, ఏడాదిపాటు వాటిని జాగ్రత్తగా కాపాడాలని ఆదేశించాడు. వినత తీసుకున్న గుడ్డు నుంచి ఏడాది తరువాత గరుత్మంతుడు పుట్టాడు. కద్రువకు ఇచ్చిన గుడ్డు ఏ మార్పూ లేకపోవడంతో ఆమె ఆ గుడ్డును పగలగొడుతుంది. అందులో పూర్తిగా ఎదగని బిడ్డ కనిపిస్తాడు. ఆవేదన చెందిన కద్రువ మళ్ళీ ప్రార్థించగా, శివుడు ప్రత్యక్షమై, ఆ బిడ్డ సూర్యుడికి రథసారథి అవుతాడని ఆశీర్వదించాడు. అతడే అనూరుడు లేదా అరుణుడు. కైలాసం వెళ్ళి, శివ దర్శనం కోసం అనూరుడు తపస్సు చేస్తాడు. 'ఊరువులు లేని నువ్వు కైలాసానికి ఎలా వెళ్తావ'ని సూర్యుడు హేళన చేస్తాడు. అనూరుడి తపస్సు ఫలించి, శివుడు దర్శనమివ్వడమే కాకుండా... అతణ్ణి ఎగతాళి చేసిన సూర్యుణ్ణి శపిస్తాడు. దీంతో సూర్యుడు తన తేజస్సును కోల్పోతాడు. శాప పరిహారం కోసం సూర్యుడు ప్రార్థిస్తే, ఏడు నెలల పాటు తననూ, పార్వతినీ ఏనుగుపై ఆకాశంలో ఊరేగించాలని శివుడు ఆదేశిస్తాడు.. ఏడో నెల పూర్తవడానికి కొన్ని నెలల రోజుల ముందు, 'నా శాప విముక్తి సంగతి ఏమయింద'ని శివుణ్ణి సూర్యుడు అడిగాడు. దీనికి ఆగ్రహించిన పార్వతి గడుపు పూర్తవకుండా శాప విమోచనం కోరడమేమిటంటూ సూర్యుణ్ణి శపించడానికి లేస్తుంది. ఆమె శాపానికి సూర్యుడు గురైతే లోకమంతా పూర్తిగా అంధకారంలో నిండిపోతుందని గ్రహించిన శివుడు ఆమెను బుజ్జగించి, సూర్యుడికి శాపవిమోచన ప్రసాదిస్తాడు. సూర్యుడికి తన తేజస్సు తిరిగి వస్తుంది. ఆ కథను ప్రతిబింబించేదే ఈ విగ్రహమని స్థలపురాణం చెబుతోంది. గంగాదేవికి శివుడు తలపై... తనకన్నా ఉన్నతమైన స్థానం ఇచ్చాడని పార్వతి అలిగిందనీ, శివుడు ఆమెను బతిమాలాడనీ... ఆ సందర్భాన్ని ఈ విగ్రహం గుర్తు చేస్తుందనీ మరో కథ. ఇలాంటి విశిష్టతలున్న ఈ ఆలయానికి వెయ్యేళ్ళకు పైగా చరిత్ర ఉంది. ఈ గుడి తమిళనాడులోని ముఖ్యపట్టణమైన కుంభకోణానికి సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. అయిదు అంతస్థుల రాజగోపురంతో సమున్నతంగా కనిపించే ఈ క్షేత్రంలో అనేక ఉప ఆలయాలున్నాయి.

# సినిమా



## రెజీనా కసాండ్రా బర్త్ డే స్పెషల్..
## సన్నీడియోల్ టీం జాట్‌లుక్ వైరల్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తోన్న చిత్రం జాట్ టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఎస్‌డీజీఎం గా రాబోతున్న ఈ చిత్రానని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న రెజీనాకు శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. ఆకుపచ్చ ఫ్లోరల్ డిజైన్ చీరలో చిరునవ్వులు చిందిస్తున్న రెజీనాలుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ లాంచ్ చేసిన టీజర్ స్టన్నింగ్ యాక్షన్ పార్ట్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఈ చిత్రంలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమాతో గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.




## ట్విస్ట్‌తో అజయ్ దేవ్‌గన్
## సింగం అగెయిన్ ఓటీటీ ఎంట్రీ

రోహిత్ శెట్టి పాపులర్ కాప్ యూనివర్స్ సింగం ఫ్రాంచైజీలో ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన సినిమా సింగం అగెయిన్ బాలీవుడ్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ టైటిల్ రోల్‌లో నటించగా. అక్షయ్ కుమార్, రన్‌వీర్ సింగ్, అర్జున్ కపూర్, టైగర్ ష్రాఫ్, కరీనాకపూర్, దీపికాపదుకొనే కీలక పాత్రలు పోషించారు. నవంబర్ 1 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాగా.. మిక్స్ డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. కాగా థియేటర్లలో ప్రేక్షకుల అంచనాలను చేరుకోలేకపోయిన ఈ చిత్రం ఇక డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. ఈ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ చిత్రాన్ని మేకర్స్ ట్విస్ట్‌తో సినిమాను వీక్షించే అవకాశం కల్పించారు. ప్రస్తుతానికి ఈ చిత్రాన్ని రూ.499 ధరతో రెంటల్ ఫీ విధానంలో చూడొచ్చు. ఇక ఎవరైతే ఉచితంగా చూడాలనుకుంటున్నారో మరికొన్ని రోజులు ఆగాల్సిందేనన్నమాట. ఈ చిత్రాన్ని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, జియో స్టూడియోస్, రోహిత్ శెట్టి పిక్చర్స్, దేవ్‌గన్ ఫిలిమ్స్ సంయుక్తంగా తెరెక్కించాయి. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందనేది చూడాలి



## వెంకటేశ్ బర్త్ డే స్పెషల్..
## ఇంప్రెసివ్‌గా సంక్రాంతికి వస్తున్నాం మీను సాంగ్ ప్రోమో

క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు.

ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

## అల్లు అర్జున్‌కు
## హైకోర్టు మధ్యంతర బెయిల్..
### నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ రద్దు

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట కేసులో ఆరెస్ట్ అయిన అల్లు అర్జున్‌కు హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దాంతో పోలీసులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు అల్లు అర్జున్‌పై నమోదైన కేసును కొట్టివేయాలని, సాధ్యంకాని పక్షంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో పోలీసులు పెట్టిన సెక్షన్‌లు అల్లు అర్జున్‌కు వర్తించవని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. నటుడు అయినంత మాత్రాన సామాన్య పౌరులకు వర్తించే మినహాయింపులను అల్లు అర్జున్‌కు నిరాకరించలేమని, ఆయనకు జీవించే హక్కు ఉన్నదని కోర్టు పేర్కొన్నది. అర్నాబ్ గోస్వామి కేసులో బాంబే కోర్టు తీర్పును ఆధారంగా తీసుకుని ఈ ఉత్తర్వులు ఇస్తున్నామని న్యాయమూర్తి తెలిపారు. మధ్యంతర బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఇప్పటికే చంచల్‌గూడ జైలుకు తరలించిన అల్లు అర్జున్‌ను మరికాసేపట్లో విడుదల చేసే అవకాశం ఉంది.



## 'ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం'

# స్ఫూర్తితో మహా కుంభమేళా

**ప్రయాగరాజ్:** కులమతాలకు అతీతంగా ప్రజలందర్నీ ఏకం చేసే మహా యజ్ఞమే కుంభమేళా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం" అనే సందేశాన్ని సంగమ స్నానం ద్వారా దేశవాసులు చాటుతారని అన్నారు. ఎంతరెందరో సాధువులు, సన్యాసులు, రుషులు, పండితులు, సాధారణ ప్రజానీకం కలిసికట్టుగా మూడు నదుల సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తారని, కులాల మధ్య అంతరాయాలు, మత ఘర్షణలు ఇక్కడ మటుమాయమవుతాయని చెప్పారు. మహాకుంభమేళా ద్వారా దేశానికి, సమాజానికి సానుకూల సంకేతాలు వెళ్తాయన్నారు. ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమం (గంగ–యమున–సరస్వతి కలిసే చోటు)లో శుక్రవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని అనంతరం జరిగిన 'మహాకుంభ్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

వచ్చే ఏడాది జరిగే మహాకుంభ మేళా దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతను సమున్నత శిఖరాలకు చేరుస్తుందన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. మహాకుంభ మేళా విజయవంతానికి పాటుపడుతున్న వర్కర్లు, పారిశుద్ధ్య



కార్మికులను ప్రధాని అభినందించారు. ప్రయాగరాజ్ గడ్డ సరికొత్త చరిత్రను సృష్టించడం ఖాయమని అన్నారు. ఒకే మాటలో చెప్పాలంటే మహాకుంభమేళాతో జరిగే ఈ ఐక్యతా మహాయజ్ఞం గురించి యావత్ ప్రపంచం చర్చించుకుంటుందన్నారు. ఎలాంటి కమ్యూనికేషన్ లేని రోజుల్లోనే మహాకుంభమేళా వంటి కార్యక్రమాలు సామాజిక మార్పులకు పునాది వేశాయని, ఇలాంటి సందర్భాలే దేశ ఐక్యతా సంకేతాన్ని దశదిశలా చాటుతాయని తెలిపారు.

కుంభ్, ఇతర మతపరమైన తీర్థయాత్రలను గత ప్రభుత్వాలు సరైన అవగాహన లేక నిర్లక్ష్యం చేశాయని ప్రధాని విమర్శించారు. భక్తులు అనేక ఇక్కట్లకు గురయ్యేవారని, కానీ ఈసారి ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని చెప్పారు. ఇప్పుడు భారత సంస్కృతిని గౌరవించే ప్రభుత్వాలు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఉన్నట్టు తెలిపారు. రాబోయే కుంభమేళాకు సౌకర్యాల కల్పనను డబుల్ ఇంజన్ గవర్నమెంట్ ఒక బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. కాగా, ప్రధానితో పాటు ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్

**న్యూఢిల్లీ:** రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించిందని విమర్శించారు. భారత రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్లమెంటులో ప్రత్యేక చర్య జరిగింది. ప్రభుత్వం తరఫున రాజ్‌నాథ్ సింగ్ ఈ చర్చను ప్రారంభించారు. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి నైతిక దిక్సూచి అని, ప్రతి వ్యక్తికి బలమైన గుర్తింపును అందిస్తుందని పేర్కొన్నారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు "భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళు అయిన సందర్భంగా ఈ సభకు, దేశ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనానికి సంబంధించిన అన్ని కోణాలను స్పృశిస్తూ జాతి నిర్మాణానికి రాజ్యాంగం మార్గం ఏర్పరిచిందని చెప్పగలను. భారతదేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని మా ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కాస్ విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ స్ఫూర్తితో, భారత రాజ్యాంగంలో రాసిన ధర్మానికి అనుగుణంగా పని చేస్తోంది. ప్రగతిశీల, ఇన్‌క్లూజివ్, ట్రాన్స్‌పర్మేటివ్ రాజ్యాంగం మనది. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి కూడా దేశ ప్రధాని కావచ్చు, రాష్ట్రపతి కావచ్చు" అని రాజ్‌నాథ్ తన చర్చలో పేర్కొన్నారు.

పోస్ట్‌కలోనియల్ డెమెక్రసీలు, వారి రాజ్యాంగాలు ఎంతోకాలం మనలేదని, కానీ భరత రాజ్యంగం ఎన్ని సవాళు ఎదురైనా మౌలిక స్ఫూర్తిని కోల్పోకుండా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా కీలక భూమిక పోషిస్తోందని రాజ్‌నాథ్ అన్నారు. రాజ్యాంగ కస్టోడియన్‌గా సుప్రీంకోర్టు పాత్రను అంతా అంగీకరిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ అనే మాట ఇవాళ వినిపిస్తోందని, అది అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎవరు రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారు, ఎవరు గౌరవించడం లేదనే విషయాన్ని కూడా మనం అవగతం చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు.

### అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలా సీతారామన్.. వరుసగా ఆరోసారి చోటు



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో చోటు సాధించారు. ఫోర్బ్స్ ఏటా వ్యాపారం, వినోదం, రాజకీయ, దాతృత్వం తదితర రంగాల నుంచి ప్రభావవంతమైన వ్యక్తుల ర్యాంకింగ్‌లను విడుదల చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ నుంచి మొత్తం ముగ్గురికి చోటు దక్కింది. అందులో నిర్మలమ్మ తొలి స్థానంలో నిలిచారు. ఇక వరుసగా ఆరో సంవత్సరం ఈ జాబితాలో ఆమె చోటు దక్కించుకోవడం విశేషం. శక్తిమంతమైన మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ తొలిసారి 2019లో చోటు దక్కించుకున్నారు. ఆ ఏడాది ఆమెకు 34వ ర్యాంక్ దక్కింది. 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానం సాధించిన ఆమె 2022లో 36వ స్థానం, 2023లో 32వ స్థానంలోనిలిచారు. ఇప్పుడు 28వ స్థానంలో చోటు దక్కించుకోవడం విశేషం. ఏటా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటూ వస్తున్నారు. ఇక నిర్మలమ్మ తర్వాత ఈ జాబితాలో ప్రముఖ ఐటీ సంస్థల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్, హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవో అయిన రోష్ని నాడార్ మల్హోత్రా 81వ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా 82వ స్థానంలో ఉన్నారు.

# ఇది సంవిధాన్...సంఘ్ బుక్ కాదు

**న్యూఢిల్లీ:** దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమని గతం గురించే బీజేపీ మాట్లాడుతుందని, ఆయన జ్ఞాపకాలను చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని, అయినప్పటికీ స్వాతంత్ర్య పోరాటం, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను ఎవరూ చెరిపివేయలేరని లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. గత పదేళ్లలో దేశ ప్రగతి కోసం ఏం చేశారో, ఇప్పుడేం చేస్తున్నారో వాళ్లు మాట్లాడాలని అన్నారు. ఇది సంవిధాన్ అనీ సంఘ్ బుక్ కాదని విమర్శించారు. భారత రాజ్యాంగం 75వ వసంతంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో దీనిపై ప్రత్యేక చర్చలో ప్రియాంక మాట్లాడారు. అదానీ అంశంపై ప్రభుత్వం చర్చించేందుకు భయపడటం వల్లే వ్యూహాత్మకంగా లోక్‌సభను సజావుగా నడవనీయడం లేదని విమర్శించారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కూడా సభకు హాజరయ్యారు.



"సంభాల్ బాధిత కుటుంబాలకు చెందిన కొందరు నన్ను కలుసుకునేందుకు వచ్చారు. వారిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఒకరికి నా కుమారుడి వయస్సు ఉంటుంది. మరొకరికి 17 ఏళ్లు. వాళ్ల తండ్రి ఒక టైలర్. ఆయనకు ఒక డ్రీమ్ ఉంది. తన పిల్లలను బాగా చదివించి ఒకరిని డాక్టర్‌ను, మరొకరిని జీవితంలో స్థిరపడేలా చేయాలని అనుకునేవాడు. ఆయనను పోలీసులు కాల్చిచంపారు. తాను పెరిగి పెద్దయ్యాక తన తండ్రి కోరిక మేరకు డాక్టర్ అవుతానని 17 ఏళ్ల అద్నాన్ చెప్పాడు. అతని మనసులో అలాంటి ఆశలు, కలలకు అవకాశం కల్పించింది భారత రాజ్యాంగమే" అని ప్రియాంక అన్నారు.

కులగణన జరపకుండా కేంద్రం తప్పించుకుంటోందని ప్రియాంక గాంధీ విమర్శించారు. కులగణన ఇప్పటి అవసరమని, విధానాల రూపకల్పనకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు. భారత రాజ్యాంగ ఒక రక్షాకవచం వంటిందని, పౌరులకు న్యాయం, ఐక్యమత్యం, భావ ప్రకటానా స్వేచ్ఛకు కవచం అని అన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న వాళ్లు చాలా పెద్దమాటలే చెబుతూ, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమనే కవచానికి తూట్లు పొడుస్తోందని తప్పుపట్టారు. ప్రైవేటీకరణతో రిజర్వేషన్లను బలహీన పరచే ప్రయత్నం చేస్తోందన్నారు.

ఉన్నావో అత్యాచారం, నిరుద్యోగం, వయనాడ్‌లో కొండచరియల వైపరీత్యం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను ప్రియాంక తన చర్యలో ప్రస్తావించారు. ఉన్నావోలో అత్యాచార బాధితురాలి ఇంటికి వెళ్లానని, ఆమె తండ్రిని కలిసానని, వారు వ్యవసాయ భూమిని తగులపెట్టారని, సోదరులను కొట్టారని, తమకు న్యాయం జరగాలని ఆయన వాపోయారని సభ దృష్టికి ప్రియాంక తెచ్చారు. భారత రాజ్యాంగం మహిళలకు అధికారం ఇచ్చిందని, కానీ మహిళలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, తన హక్కుల కోసం వారు మరో పదేళ్లు వేచిచూడాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులకు భద్రత కల్పించడం లేదని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణానికి ఎలాంటి పరిష్కారం చూపించడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ధనవంతులు ఇంకా ధనవంతులవుతుంటే, పేదవాళ్లు మరింత పేదవాళ్లవుతున్నారని ఆక్షేపించారు. పరోక్షంగా ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల్లోకి వెళ్లేందుకు 'కింగ్'కు ధైర్యం సరిపోవడం లేదన్నారు. గత 15 రోజులుగా తాను పార్లమెంటుకు వస్తున్నానని, అనేక అంశాలు సభలో ప్రస్తావించాల్సి ఉన్నప్పటికీ ప్రధానమంత్రి కేవలం 10 నిమిషాలే సభలో కనిపించారని అన్నారు. చివరగా 'సత్యమేయ జయతే' అంటూ ప్రియాంక తన చర్చను ముగించారు.

## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ కోరుతున్నా, ఆర్టికల్ 370 మాదిరిగా జరుగకూడదు

**శ్రీనగర్:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా దీనిపై స్పందించారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ జరుగాలని తాను కోరుతున్నట్లు తెలిపారు. జమ్ముకశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు మాదిరిగా జరుగకూడదని చెప్పారు. 'ఈ బిల్లు ఇంకా పార్లమెంటు ముందుకు రాలేదు. దానిపై సభలో చర్చ జరుగుతుంది. చర్చ బహిరంగంగా ఉండాలి. 2019లో ఆర్టికల్ 370 రద్దు జరిగినట్లుగా ఇది ఉండకూడదు. ఈ బిల్లును బహిరంగంగా చర్చించాలి' అని మీడియాతో అన్నారు. కాగా, తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎంపీలతో ఈ బిల్లు గురించి చర్చించి వారి అభిప్రాయం తెలుసుకుంటామని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. పార్లమెంట్‌లో ఈ బిల్లుపై ఎలా ఓటు వేయాలో అన్నది వారికి చెబుతామని అన్నారు.



## ప్రియాంకాగాంధీ తొలి స్పీచ్ ఎక్సలెంట్



లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ చేసిన తొలి ప్రసంగాన్ని ఆమె తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ మెచ్చుకున్నారు. ఇవాళ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్తున్న సోనియాగాంధీని.. ప్రియాంకాగాంధీ ప్రసంగంపై మీ అభిప్రాయం ఏమిటని మీడియా ప్రశ్నించగా.. ఆమె 'ఎక్సలెంట్' అని స్పందించారు. ఆ తర్వాత తన కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఇటీవల ఎంపీగా గెలిచిన ప్రియాంకాగాంధీ.. ఇవాళ లోక్‌సభలో తొలిసారి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ఆమె ఘాటు విమర్శలు చేశారు. దేశ పౌరులకు రక్షణ కవచం లాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు. కులగణన విషయంలో ప్రభుత్వ తీరుపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కులగణనపై ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తరచూ మాజీ ప్రధాని నెహ్రూ పేరెత్తడంపై కూడా ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశానికి సంబంధించిన ప్రతి విషయానికి నెహ్రూనే బాధ్యులా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్



**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు.

గురువారం దంకారుణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్–దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ) బలగాలతో పాటు దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాల సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి చెందారు. కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు.

## భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్

**మన ఇస్రో శాస్త్రవేత్తల హెచ్చరిక**

**అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్**

**భవిష్యత్తులో భూమిని ఢీకొట్టే అవకాశం ఉందన్న ఇస్రో శాస్త్రవేత్తలు**

**ఇస్రోకు చెందిన 'నేత్ర' విభాగం ఆధ్వర్యంలో పరిశోధన**



అంతరిక్షంలో తిరుగుతున్న ఒక భారీ ఆస్టరాయిడ్ భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఇస్రో' శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆ ఆస్టరాయిడ్ ఢీకొంటే దారుణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ ఆస్టరాయిడ్ పై ఇస్రో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తాజాగా వెల్లడించారు.

**మరో ఐదేళ్లలో ఢీకొనే చాన్స్...**

అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్ భవిష్యత్తులో భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సుమారు 450 మీటర్ల పొడవు, 170 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఆస్టరాయిడ్... 2029 ఏప్రిల్ 13న భూమికి అత్యంత దగ్గరగా అంటే.. కేవలం 32 వేల కిలోమీటర్ల సమీపం నుంచి దూసుకువెళుతుందని తేల్చారు. అంటే భూమి చుట్టూ స్థిర కక్ష్యలో తిరిగే కమ్యూనికేషన్ శాటిలైట్ల కంటే కూడా ఇది దగ్గరగా వస్తుండడం గమనార్హం.

**'నేత్ర' ఆధ్వర్యంలో పరిశోధన**

అపోఫిస్ మన యుద్ధనౌక ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య కంటే పెద్దదని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. అపోఫిస్ భూమిని ఢీకొట్టే పరిస్థితి, దాని గమనం, ఇతర అంశాలపై ఇస్రోలోని 'నేత్ర (నెట్ వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలసిస్)' విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో నాసాకు చెందిన ఒసిరిస్ ఆర్‌ఈఎక్స్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామ్సెస్ విభాగాలతో ఆస్టరాయిడ్లపై పరిశోధనలో కలసి ముందుకువెళుతున్నట్టు వివరించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.